విశాఖ నగర ప్రజలందరికీ
దీపావళి శుభాకాంక్షలు



మంచిపై చెడుకు ప్రతీకగా జరుపుకునే ఈ దీపావళి.. చిమ్మచీకట్లను చీల్చుతూ వెలుగులు పంచే ఈ పండుగ.. జీవితంలోనో కొత్త వెలుగులు నింపుతుందని విశ్వసిస్తూ.. విశాఖ సమాచారమ్ పాఠకులకు శ్రేయోభిలాషులకు ఈ దీపావళి మీ జీవితంలో వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ ప్రతీ ఒక్కరికి దీపావళి శుభాకాంక్షలు.

ఇట్లు
సంపాదకులు , విశాఖ సమాచారమ్



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్



Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.



RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 36 విశాఖపట్నం, 12 నవంబరు 2023 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00


## కళ్యాణ వేంకటేశ్వరునికి తిరుమంజనం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం నగరంలోని అక్కయ్యపాలెం లలితానగర్‌లో ఉన్న లలితాపీఠంలో ఈరోజు తిరుమంజనం శ్రీ భూసమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామికి తిరుమంజన పూజా కార్యక్రమం కనుల పండుగగా జరిగింది.

కుర్తాళం పీఠాధిపతులు, పరమహంస పరివ్రాజకాచార్యులు, నడిచే దైవం, జగద్గురువులు శ్రీ శ్రీ శ్రీ సిద్దేశ్వరానందభారతీ మహాస్వామి వారి ఆధ్వర్యంలోని శ్రీ లలితా పీఠంలో మేనేజర్ శ్రీ కృష్ణశర్మ ఆధ్వర్యంలో లలితాపీఠం సిబ్బంది వేదపండితులు కళ్యాణ వేంకటేశ్వర స్వామివారిని ముందుగా విచక్షణ ఆరాధన శ్రీ పూజా సామగ్రి తదితరాలను నీటితో శుభ్రం చేశారు. శ్రీవారిని పూర్తిగా వస్త్రంతో కప్పివుంచి శుద్ధి చేసిన తర్వాత నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, కిచిలీగడ్డ, పచ్చాకు, గడ్డకర్పూరం, గంధం పొడి, కుంకుమ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర మిశ్రమాన్ని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ప్రోక్షణం చేశారు. తర్వాత పూజా సామగ్రి తదితరాలను నీటితో శుభ్రం చేశారు. శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి తిరుమం




జనం ఘనంగా నిర్వహించారు డిసెంబరు 9న తిరుమంజనం జరుగనుంది. కనుల పండుగగా సాగే తిరుమంజనం పూజా కార్యక్రమంలో పాల్గొనే భక్తులు వివరములకు

(మిగతా 2లో)

## నగరంలోని నగల దుకాణాలలో తూకాల మోసం

### కేసు నమోదు చేసిన అధికారులు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలోని కొన్ని బంగారం దుకాణాల్లో మి.గ్రాముల తూకాలు సక్రమంగా లేనట్లు గుర్తించి తూనికలు, కొలతలు శాఖ అధికారులు 12 కేసులు నమోదు చేశారు. మొత్తం మూడు జిల్లాలలోను కేసులు, విశాఖలో 558, అనకాపల్లిలో 558, అల్లూరి జిల్లాలో 57 కేసులు నమోదయయ్యాయి.

ఇవి కాక ఇంకా విస్తృతంగా తనిఖీలు కొన సాగిస్తున్నట్లు అధికారులు తెలియజేశారు.

**మొబైల్ దుకాణాల్లో**

డాబాగార్డెన్స్‌లోని మొబైల్ దుకాణాల్లో తయారీ వివరాలు లేకుండానే అమ్ముతున్న దుకాణాలపై ఐదు కేసులు నమోదు చేశారు.



ఉమ్మడి విశాఖ జిల్లాలో తూనికలు కొలతల్లో మోసాలు అధికంగా చోటుచేసుకుంటు న్నాయి. తరచూ అధికారులకు ఫిర్యాదులు అందడంతో తనిఖీల

(మిగతా 2లో)

## 24 గంటల వ్యవధిలో దేశంలో 1,400 భూకంపాలు



రెక్జావిక్: ఐరోపాకు చెందిన ద్వీప దేశం ఐస్‌లాండ్ వరుస భూ ప్రకంపనలతో వణికిపోతోంది. సుమారు 14 గంటల వ్యవధిలో 800 ప్రకంపనలను చవిచూసింది., 24 గంటల వ్యవధిలో దేశంలో 1,400 భూకంపాలు నమోదైనట్లు అది నివేదించింది. అంతకు ముందు రోజుల్లో వేల సంఖ్యలో నమోదయ్యాయి రెక్జానెస్ ప్రాంతంలో ఇవి చోటుచేసుకున్నాయి. దాంతో ఐస్‌లాండ్ శుక్రవారం అత్యవసర పరిస్థితిని ప్రకటించింది.

ఐస్‌లాండ్‌లో రాజధాని నగరం రెక్జావిక్‌కు 40 కిలోమీటర్ల దూరంలో రెండు బలమైన ప్రకంపనలు సంభవించాయి. వాటి తీవ్రత రిక్టర్ స్కేల్‌పై అత్యధికంగా 5.2 గా నమోదైంది. దాంతో సమీప ప్రాంతాల్లో రహదారులు ధ్వంసం కావడంతో రాకపోకలను నిలిపివేశారు. ఇదిలా ఉంటే.. అక్టోబర్ చివరి నుంచి రెక్జానెస్ ప్రాంతంలో

(మిగతా 2లో)

## నాస్‌కామ్ సిఓఈలో కో క్రియేటివ్ కార్నర్ ప్రారంభం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఏయూలో నెలకొల్పిన నాస్‌కామ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ భవనం మెదటి అంతస్థులో నూతనంగా ఏర్పాటు చేసిన కో క్రియేటివ్ కార్నర్‌ని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి శనివారం ఉదయం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ భవిష్యత్ సవాళ్లకు పరిష్కారాలను యువతే చూపుతారన్నారు. భారత్‌ని 10 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చే శక్తి యువత, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, ఆవిష్కర్తలతో మాత్రమే సాధ్యపడుతుం దన్నారు. నాస్‌కామ్ సిఓఈలోనికి ఏయూ విద్యార్థులను ఆహ్వానించాలని, ఇక్కడి స్టార్టప్ విజయాలను వారితో పంచుకోవాలని సూచించారు. ఏయూ ఆ హబ్ ఇప్పటికే 100 అంకుర సంస్థలకు

(మిగతా 2లో)

## పదవుల్లో ప్రాధాన్యతలపై సీఎం కీలక వ్యాఖ్యలు..!



ఏపీలో ప్రభుత్వం తన ఒక్కడిది కాదని..అందరి ప్రభుత్వమని ముఖ్యమంత్రి జగన్ పేర్కొన్నారు. సాధికారిత అనేది మాటల్లో కాదు.. చేతల్లో చూపించామని చెప్పారు. లంచాలు, వివక్షకు తావు లేకుండా పాలన కొనసాగిస్తు న్నామన్నారు. ప్రతి పేదవాడి సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం పని చేస్తోందని సీఎం వివరించారు. ఎన్నికల కోసం కాదని..ప్రతీ వర్గానికి..ప్రతీ పేదవాడికి మంచి చేయాలనేది తన తపనగా చెప్పిన సీఎం జగన్ తాను కోరుకొనేది ఏంటో స్పష్టం చేసారు.

గుండెల్లో పెట్టుకుని : మైనార్టీలను ప్రభుత్వం గుండెల్లో పెట్టుకుని చూసుకుంటుందని ముఖ్యమంత్రి జగన్ చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వంలో మైనార్టీలను టీడీపీ గాలికొదిలేసింది. డిప్యూటీ సీఎం హెూదాతో మైనార్టీలను ఈ ప్రభుత్వం గౌరవిస్తోందన్నారు. ముస్లింలలో పేదలందరికి వైయస్ఆర్ రిజర్వేషన్‌లు అమలు చేశారని సీఎం గుర్తు చేశారు. ఆయన కుమారుడిగా నాలుగు అడుగులు ముందు వేస్తూ మన పార్టీ నుంచి నలుగురు మైనార్టీలను ఎమ్మె ల్యేలుగా గెలిపించుకున్నాం. మైనార్టీలకు మంత్రి వర్గంలో సముచిత స్థానం కల్పిం చామని సీఎం వైయస్ జగన్ చెప్పారు. భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న సీఎం జగన్ మైనార్టీల అభ్యున్నతి కోసం 2019 నుంచి అనేక మార్పులు తీసుకొచ్చామని వివరించారు.

పదవుల్లో ప్రాధాన్యత : 53 నెలల తన పాలనలో రెండు సార్లు

(మిగతా 2లో)

## చుక్కల్లోకి సినిమా చంద్రుడు

'రంగుల రాట్నం' సినిమాతో సినీ ప్రపంచానికి పరిచయమై 'పదహారేళ్ల వయసు' లాంటి సినిమాలో వైవిధ్యమైన నటనను ప్రదర్శించి చిత్ర సీమలో 'సిరి సిరి మువ్వలు' మోగించిన చంద్రమోహన్ ఈ లోకాన్ని వీడి వెళ్లిపోయారు. అనారోగ్యంతో శనివారం ఆయన తుదిశ్వాస విడిచారు. ఈ సందర్భంగా గతంలో ఆయన పలు ఇంటర్వ్యూల్లో పంచుకున్న విశేషాలను ఓ సారి ఆయన మాటల్లోనే గుర్తుచేసుకుందాం..!

"తొలి సినిమా 'రంగుల రాట్నం'తో మంచి పేరొచ్చింది. నంది అవార్డు కూడా అందుకున్నా. కానీ ఆరు నెలల వరకూ మరో సినిమా లేదు. ఆ తర్వాత 'మరుపురాని కథ', 'బంగారు పిచ్చుక' చిత్రాల్లో నటించాను. అటుపైన రెండున్నర ఏళ్లవరకూ వేషాలే లేవు. మా గురువు బి.ఎన్.రెడ్డిగారు నన్ను హీరోగా తప్ప చేయవద్దన్నారు. అందుకే మొదట్లో చిన్న చిన్న వేషాలు వచ్చినా అంగీకరించలేదు. ఇంటి నుంచి డబ్బు తెప్పించుకోవడానికి మొహమాటం. మద్రాసు వెంకటనారాయణ రోడ్డులో ఉన్న పార్కులో పస్తులతో పడుకున్న రోజుల్ని ఇప్పటికీ మరిచిపోలేను. ఒకదశలో మద్రాసు వదిలి వెళ్లిపోదామనే అనుకున్నాను. కానీ పట్టుదల పెరిగి అక్కడే ఉండి తేల్చుకుందామని నిర్ణయించు కున్నాను. నన్ను నేను పోషించుకోవాలి. ప్రేక్షకులు నన్ను మరిచిపోకూడదు. అందుకే హీరోగానే నటించాలనే నా పట్టుదలను వీడి అన్ని రకాల వేషాలు వేసి ఆర్టిస్ట్‌గా బిజీ అయ్యాను. అలా చేయడం వల్లే ఇండస్ట్రీలో 50 ఏళ్లు ఉండగలి గాననిపిస్తోంది" అని ఓ సందర్భంలో చంద్రమోహన్ పంచుకున్నారు.

"ఇండస్ట్రీలో వందల సినిమాల్లో చేశా. కానీ, మనసుకు నచ్చిన సినిమాలు కొన్నే ఉన్నాయి. తొలి సినిమా 'రంగుల రాట్నం' నాకు చాలా ఇష్టమైన సినిమా. 'ఆమె', 'కలికాలం', 'సగటు మనిషి'.. నాకు తృప్తిగా అన్పించాయి. 'పదహారేళ్ల వయసు'తో చాలా పేరొచ్చినా అది రీమేక్ సినిమా. అందుకే ఆ సినిమా పట్ల నేను సంతృప్తిగా లేను. కానీ, ఆ సినిమా చేసిన తర్వాత.. ఓసారి కమల్‌హాసన్ మాట్లాడుతూ నాకంటే చంద్రమోహన్ చాలా బాగా చేశాడని మెచ్చుకున్నారు. అది చాలు అన్పించింది. ఇక, సిరి సిరి మువ్వ కూడా దర్శకుడి అభిరుచి మేరకే చేశా" అని ఆలీతో సరదాగా ఇంటర్వ్యూలో చంద్రమోహన్ చెప్పారు.



**శోభన్‌బాబు నా దగ్గర డబ్బు తీసుకునేవారు..**

"శోభన్‌బాబు నాకు చాలా మంచి స్నేహితుడు. ఆయన చాలా ఆస్తిపరుడు. అయినా.. నన్ను డబ్బులు అడిగేవారు. మొదట్లో ఆశ్చర్యపోయా. నేను ఇచ్చిన డబ్బుతో కలిసొచ్చిందని ఆయన నమ్మేవారు. అందుకే, ఆస్తి

(మిగతా 2లో)

## జివిఎంసిలో ఘనంగా జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్వాతంత్ర్య సమరయోధులు జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ మన భారత దేశానికి అందించిన సేవలు మరువలేనివని, ఆదర్శనీయమని, స్ఫూర్తిదాయకమని విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర కార్యక్రమమైన మైనారిటీల సంక్షేమ దినోత్సవ సందర్భంగా జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని జివిఎంసి ప్రధాన కార్యాలయంలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్, జివిఎంసి అధికారులు, ఉద్యోగులతో కలసి ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లా డుతూ, జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత ప్రభుత్వ ప్రథమ విద్యా శాఖా మంత్రిగా పని చేశారని, వారి అసలు పేరు మొహియుద్దీన్ అహ్మద్, అబుల్ కలాం అనేది బిరుదని, ఆజాద్ కలం పేరని తెలిపారు. ఆయన 1888 నవంబర్ 11 మక్కాలో జన్మించారని, భారత స్వాతంత్ర్య సమర ముఖ్య నాయకులలో ఒకరని అన్నారు. అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పెర్షియన్, బెంగాలి మొదలగు అనేక బాషలలో మంచి ప్రావీణ్యులని, భారత ప్రభుత్వంలో 11 సంవత్సరాల పాటు విద్యశాఖా మంత్రిగా పని చేసారని అన్నారు. వారి ఆదర్శ స్ఫూర్తిగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో ప్రతి పేద ఇంటిలో గల విద్యార్థిని విద్యార్థులు వున్నత శిఖరాలను అధిరోహించాలనే ధృడ సంకల్పంతో ప్రతి విద్యార్థికి విద్యను అందించే విధంగా కార్యాచరణ చేపడుతున్నారని, ఆ దిశగా నవంబర్ 11న జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని మైనారిటీల సంక్షేమ దినోత్సవం

(మిగతా 2లో)


యోగా చేయండి- ఆరోగ్యంగా ఉండండి

కరోనా అనంతరం చాలామంది ఊపిరితిత్తులు, గుండెకు సంబంధించిన సమస్యలను ఎదుర్కొంటున్నారు. కొంతమంది అకస్మాత్తుగా ప్రాణాలు కూడా విడుస్తున్నారు.


ఈ సమస్యకు యోగా చక్కటి పరిష్కారం సూచిస్తుంది.

క్రమం తప్పకుండా యోగా చేయడం ద్వారా ఊపిరితిత్తులు క్రమమైన శ్రమకులోనై అక్కడ ఉన్నక్రిములు తొలగిపోవడమే కాకుండా రక్తప్రసరణ క్రమబద్ధమై గుండెకు బలం చేకూరుతుంది.

సుమారు 35 ఏళ్లుగా విశాఖనగరంలో వేలాదిమందిని యోగాద్వారా ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దుతున్న

పతంజలి యోగా కేంద్రం సందర్శించండి

పతంజలి యోగా కేంద్రం
చిరునామా : సత్యసాయి ఆర్చి ఎదురుగా, కళ్యాణి మెస్ ప్రక్కన, ఉషోదయ జంక్షన్, ఎంవీపీ కోలని. విశాఖపట్నం.
యోగా గురువులు : శ్రీ ఘట్టి వేద భాస్కరం
సెల్: 9440332250




యోగా టీచర్లుగా శిక్షణ పొందండి
ఆంధ్ర విశ్వవిద్యాలయం ద్వారా సర్టిఫికేట్ పొందండి.

## ఆరుగురు సభ్యులతో టీడీపీ

### జనసేన ఉమ్మడి మేనిఫెస్టో కమిటీ ఏర్పాటు

ఏపీలో జగన్ పాలనకు తెర దించడమే లక్ష్యంగా టీడీపీ, జనసేన పార్టీలు పొత్తు కుదుర్చుకోవడం తెలిసిందే. ఈ క్రమంలో ఇరు పార్టీలు ఒకే మేనిఫెస్టోతో ఎన్నికలకు వెళ్లాలని ఇటీవల నిర్ణయించాయి. ఈ మేరకు నేడు ఆరుగురు సభ్యులతో టీడీపీ-జనసేన ఉమ్మడి మేనిఫెస్టో కమిటీ ఏర్పాటు చేశారు.

ఈ కమిటీలో టీడీపీ నుంచి యనమల రామకృష్ణుడు, అశోక్ బాబు, కొమ్మారెడ్డి పట్టాభిరామ్... జనసేన పార్టీ తరఫున వరప్రసాద్, ముత్తా శశిధర్, శరత్ సభ్యులుగా ఉంటారు. ఉమ్మడి మేనిఫెస్టో కమిటీ రూపకల్పనపై ఈ కమిటీ నవంబరు 13న సమావేశం కానుంది.

టీడీపీ ఇప్పటికే సూపర్ సిక్స్ పాయింట్ మేనిఫెస్టోతో ప్రజల్లోకి వెళ్లింది. పొత్తు అనంతరం జనసేనాని పవన్ కల్యాణ్ 'షణ్ముఖ వ్యూహం' పేరిట మరో 6 అంశాలు ప్రతిపాదించారు. ఉమ్మడి మేనిఫెస్టో కమిటీ పవన్ ప్రతిపాదనలను కూడా పరిగణనలోకి తీసుకుని తాజా మేనిఫెస్టోకు రూపకల్పన చేయనుంది.

# పల్లె నిద్రలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ధర్మశ్రీ



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం నియోజకవర్గం సచివాలయం-1 పరిధిలో జరిగిన పల్లెనిద్ర కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పాల్గొన్నారు. ఆయన స్థానిక నాయకులతో మాట్లాడి గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వివిధ కులాల పెద్దలతో ముచ్చటిస్తూ జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలు అడిగి పలు ప్రశ్నలకు జవాబులు రాబట్టారు. స్థానిక పెద్దలతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. పలువురి నేతలు పాల్గొన్నారు.



**పల్లె నిద్రలో పాల్గొన్న వైసీపీ నేతలు**

బుచ్చయ్యపేట మండలం ఆర్. శివరాంపురం గ్రామ సచివాలయం పరిధిలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆదేశాలు మేరకు శుక్రవారం పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. నేతలు ఇంటి ఇంటి కి పర్యటించి సంక్షేమ పథకాలు పట్ల అవగాహన కల్పించారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులు ప్రజలకు వివరించారు. ఎంపీపీ, జడ్పీటీసీ, వైస్ ఎంపీపీ, పార్టీ మండల అధ్యక్షులు, జెసిఎస్ మండల ఇంచార్జి, స్థానిక సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

| | |
|---|---|
| ఆదివారం 12-11-2023 | |
| శోభకృత్ నామ సంవత్సరము | |
| దక్షిణాయణం శరదృతువు | |
| ఆశ్వయుజ మాసం | |
| తిథి | : బ. చతుర్దశి సా. 05.47 |
| నక్షత్రం | : స్వాతి రా. 03.10 |
| వర్జ్యం | : ఉ. 07.44 ల 09.25 |

## చంద్రమోహన్ మృతితో సినీ పరిశ్రమ ఒక మంచి నటుడిని కోల్పోయింది

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ తెలుగు చలన చిత్ర నటుడు చంద్రమోహన్ మృతిపట్ల సిద్దార్ధ సోషల్ సర్వీస్ అండ్ కల్చ రల్ అసోసియేషన్అధ్యక్షులు బల్లా నాగభూష ణము ప్రగాఢ సంతాపం వెలిబుచ్చారు . అనారోగ్యముతో మరణించిన ప్రముఖ తెలుగు చలన చిత్ర నటుడు చంద్ర మోహన్ మృతితో తెలుగు చలన చిత్ర పరిశ్రమ ఒక ముఖ్య సీనియర్ నటున్ని కోల్పోయిందన్నారు. వారి లేని లోటు తీర్చ లేదని ఆయన అన్నారు.

చంద్రమోహన్ ఇప్పటివరకు ఎన్నో వందల చిత్రాలలో వివిధ రకాల పాత్రలను పోషించి ఎన్నో అవార్డులు అందుకున్నారని 82 సంవత్సరాల వయస్సు గలచంద్ర మోహన్ తన జీవితం లో సుమారు 62 సంవత్సరాల పాటు సినీ రంగానికివిశేష సేవలను అందించారని వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్ధిస్తునామని నాగభూష ణము తెలియ చేసారు..

# జగన్ నాటకాలకు యువత బలవుతోంది: నారా లోకేశ్

ఏపీ సీఎం జగన్ పై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. జగన్ నాటకాలకు యువత బలవుతోందని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ మాయమాటలు నమ్మి యువత మోసపోయిందని పేర్కొన్నారు.

ప్రతి ఏడాది జనవరి 1వ తేదీనే ఇస్తామన్న జాబ్ క్యాలెండర్ ఏదని లోకేశ్ నిలదీశారు. జగన్ పాలనలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీపై ఒక్క ప్రకటన కూడా రాలేదని స్పష్టం చేశారు. ఏటా రెండు లక్షలకు పైగా ఉద్యోగాలకు నోటిఫికేషన్ అన్నారని, కానీ ఉద్యోగాలు రాక, ఉపాధి లేక యువత తీవ్ర ఆందోళనలో ఉందని తెలిపారు.

ఉద్యోగాలు రాలేదని యువత అఘాయిత్యాలకు పాల్పడవద్దని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. మరో 6 నెలలు ఓపికపట్టండి... టీడీపీ ప్రభుత్వం వస్తుంది... యువత ఉద్యోగ, ఉపాధికి టీడీపీ భరోసా ఇస్తుంది అని ఉద్ఘాటించారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### కళ్యాణ వేంకటేశ్వరునికి తిరుమంజనం

సెల్ : 9849286779 లో సంప్రదించగలరు. ఈరోజు కనులపండుగగా సాగిన కళ్యాణ వేంకటేశ్వర స్వామివారి తిరుమంజనంలో కృష్ణసేన్ లలితా శివజ్యోతి మరియు శ్రీ కనకమేడల ప్రసాద్, శ్రీమతి కిరణ్మయి దంపతులు పాల్గొన్నారు.

### నగరంలోని నగల దుకాణాలలో తూకాల మోసం

జోరు పెంచారు. ఈ ఆర్థిక సంవత్సరంలో విశాఖ, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో మొత్తంగా 1,173 కేసులు నమోదు చేసి రూ.కోటి వరకు అపరాధ రుసుం వసూలు చేశారు.

**ఎలక్ట్రికల్ దుకాణాల్లో**

ఎక్కువగా ఎలక్ట్రికల్ దుకాణాల్లోని పరికరాల్లో ఊరూ, పేరు లేని వాటిని గుర్తించారు. మొబైల్ దుకాణాల్లోని విడి పరికరాలు, ఆటోమొబైల్ పరికరాల్లో ప్యాకేజింగ్ నిబంధనలు పాటించ కుండా విక్రయిస్తున్నవి బయటపడ్డాయి. అధిక ధరలకు విక్రయం, తూకాల్లో మోసా లు, తయారీదారుల చిరునామా వివరాలు లేకపోవడం తనిఖీల్లో వెలుగుచూశాయి.

**మిఠాయి, బేకరీ దుకాణాల్లో**

మిఠాయిలు కొనుగోలు చేశాక వాటిని బాక్సుల్లో అమ్మేస్తున్నారు. దీనివల్ల వినియోగదారులు 100 నుంచి 200 గ్రాముల వరకు నష్టపోతున్నట్లు గుర్తించారు. అధిక సంఖ్యలో బేకరీ దుకాణాల్లో కేకుల దిగువన అట్టముక్క ఉంచుతారు. దాన్ని మినహాయించకుండానే బరువు తూయడంతో మోసపోతున్నారు.

**బియ్యం దుకాణాల్లో**

బియ్యం విక్రయదారులు తప్పుడు వివరాలు, ఎంఆర్పీ లేకుండా అమ్మడం, 26 కేజీలు అని చెప్పి అంతకు తక్కువ బరువుతో విక్రయిస్తుండగా... 16 కేసులు నమోదు చేశారు.

**ఇటీవల బాధ్యతలు స్వీకరించా.:** విశాఖ నగరంలో కొందరు వ్యాపారులు ఎప్పటికప్పుడు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారు. అటువంటి వాటికి తావులేకుండా ఇన్స్పెక్టర్లను బృందాలుగా ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు చేస్తాం. మోసాలు జరుగుతున్నట్లు సందేహం ఉన్న వారిపై ప్రత్యేక దృష్టిసారిస్తాం.

**ఎక్కడ.. ఎప్పుడు..ఎవరు..**

ఆసుపత్రుల్లో శస్త్రచికిత్స పరికరాలపై చిరునామా వివరాలు లేకపోవడంతో అయిదు కేసులు నమోదు చేసి రూ.4.65 లక్షలు అపరాధ రుసుం విధించారు.

ఆసుపత్రుల్లో శస్త్రచికిత్స పరికరాలపై చిరునామా వివరాలు లేకపోవడంతో అయిదు కేసులు నమోదు చేసి రూ.4.65 లక్షలు అపరాధ రుసుం విధించారు. మధురవాడ, గాజువాక, అక్కయ్యపాలెం, వన్టౌన్ ప్రాంతాల్లో ఎంఆర్పీ లేకుండా శుద్ధ జలం విక్రయిస్తున్న కంపెనీలు, నీళ్ల సీసాలు అమ్మే వారిపై 16 కేసులు నమోదు చేసి రూ.1.42 లక్షలు వసూలు చేశారు.

### 24 గంటల వ్యవధిలో దేశంలో 1,400 భూకంపాలు

24వేల ప్రకంపనలు సంభవించాయి. శుక్రవారం తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు సుమారు 800 ప్రకంపనలు నమోదయ్యాయి.

తీవ్రమైన భూ ప్రకంపనల కారణంగా ప్రజల రక్షణార్థం అత్యవసర పరిస్థితిని ప్రకటించినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రకంపనల తీవ్రత మరింత ఎక్కువగా ఉండొచ్చని, ఈ వరుస ఘటనలు అగ్నిపర్వత విస్ఫోటాలకు దారితీయొచ్చని హెచ్చరించారు. రానున్న రోజుల్లో విస్ఫోటం సంభవించే అవకాశం ఉందని ఐస్‌లాండ వాతావరణ విభాగం అంచనా వేసింది. ప్రస్తుతం భూ ప్రకంపనలు సంభవించిన ప్రాంతానికి మూడు కిలోమీటర్ల దూరంలో గ్రిండావిక్ అనే జనావాస ప్రాంతం ఉంది. అక్కడ నాలుగువేల మంది ప్రజలు నివసిస్తున్నారు. ఈ పరిస్థితుల మధ్యలో వారిని తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఉత్తర అట్లాంటిక్ మహాసముద్రంలో గల ద్వీప దేశం ఐస్‌లాండ్‌లో.. భూకంపాలు, అగ్నిపర్వత విస్ఫోటాలు సర్వసాధారణం. ఒక్క ఐస్‌లాండ్‌లో 33 క్రియాశీలక అగ్నిపర్వత వ్యవస్థలు ఉన్నాయి.

ఈ భూకంప కార్యకలాపాల సమయంలో అధికారులు ప్రస్తుత అనిశ్చితి స్థాయిని పెంచనప్పటికీ, బ్లూ లగూన్ ఒక వారం పాటు కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేయాలని ఎంచుకుంది" అని బ్లూ లగూన్ ఒక ప్రకటనలో తెలిపింది. ఐస్‌లాండ్‌లోని బ్లూ లగూన్‌లోని లేత-నీలి నీళ్లలో ప్రజలు స్నానం చేస్తున్నారు.

### నాస్కామ్ సిఓఈలో కో క్రియేటివ్ కార్నర్ ప్రారంభం

ప్రోత్సాహం కల్పించడం, నాస్కామ్ సిఓఈ 50 అంకుర సంస్థలను ప్రోత్సహించడం మంచి పరిణామమన్నారు.

ఏపి ఇన్నోవేషన్ సొసైటీ సిఈఓ టి. అనీల్ కుమార్ మాట్లాడుతూ రక్షణ, పోర్ట్ ఆధారిత రంగాలపై యువత దృష్టిసారించి స్టార్టప్‌లను ప్రారంభించలాని సూచించారు. విద్యాసంస్థలు, పరిశ్రమలు, స్టార్టప్‌లు కలసి పనిచేయాల్సిన అవసరాన్ని వివరించారు. తాము రాష్ట్రంలో 47 ఇంక్యుబేటర్స్‌లో కలసి పనిచేస్తున్నామన్నారు.

ఏయూ ఆ హబ్ సిఈఓ రవి ఈశ్వరపు మాట్లాడుతూ ఏయూలో నెలకొల్పిన విభిన్న స్టార్టప్ ఎకోసిస్టమ్‌లను వివరించారు. యువతను ప్రోత్సహించే దిశగా రుణాలు అందిస్తున్న విధానం తెలియజేశారు. కార్యక్రమంలో ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.శశిభూషణ రావు, సిఓఈ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

### పదవుల్లో ప్రాధాన్యతలపై సీఎం కీలక వ్యాఖ్యలు..!

మంత్రిమండలిలో మార్పులు చేస్తే.. మైనార్టీ సోదరుడికి డిప్యూటీ సీఎం హోదా ఇచ్చామని గుర్తు చేసారు. నలుగురు మైనారిటీలను ఎమ్మెల్యేలుగా గెలిపించుకోగలిగామని.. తొలిసారిగా ఒక ముస్లిం సోదరి శాసన మండలి ఉపాధ్యక్ష పదవిలో ఉన్నారన్నారు. ష్ట్రంలో ఇచ్చే ప్రతి పదవిలో కూడా ఏకంగా చట్టం చేసి 50 శాతం పదవులు నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకే ఇవ్వాలని చట్టం చేసిన ప్రభుత్వమని వివరించారు. రాష్ట్రంలో ఎప్పుడూ చూడని విధంగా ప్రతి అడుగులోనూ ప్రతి మాటకు ముందు నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనారిటీ, నా అగ్రవర్ణ నిరుపేదలు అని ప్రతి సందర్భంలో నా..నా..నా..అంటూ వీరంతా నా కుటుంబం అని చెప్పి భరోసా ఇస్తూ అడుగులో అడుగు వేసిన పరిస్థితులు ఏర్పడ్డాయని చెప్పుకొచ్చారు.

ఎన్నికల కోసం కాదు : పేద అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి రూ.2.40 లక్షల కోట్లు జమ అయ్యాయని జగన్ చెప్పారు. ముస్లిం మైనారిటీలు,అక్కచెల్లెమ్మలు, అన్నదమ్ములను తీసుకుంటే 53 నెలల పాలనలో నేరుగా బటన్‌నొక్కి వారి ఖాతాల్లోకి అక్షరాల రూ.12,375 కోట్లు డీబీటీ ద్వారా పంపించగలిగితే..ఇక నాన్ డీబీటీ ద్వారా మరో రూ.10,800 కోట్లు..అంటే ఈ నాలుగున్నరేళ్ల పాలనలోఅక్షరాల రూ.23,176 కోట్లు నా ముస్లిం మైనారిటీలకు ఇవ్వగలిగామని వివరించారు. నాయకుడు అన్నవాడు ఎన్నికల కోసం పథకాలు పెట్టకూడదని, వారి భవిష్యత్ కోసం పథకాలు అమలు చేయాలనే ఉద్దేశంతోనే నిర్ణయాలు జరుగుతున్నాయని వివరించారు. హజ్ యాత్రకు వెళ్లినప్పుడు మీ బిడ్డ ప్రభుత్వం కోసం గట్టిగా దువ్వా చేయమని ముస్లిం సోదరులను కోరానని సీఎం గుర్తు చేసారు.

### జివిఎంసిలో ఘనంగా జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

రాష్ట్ర కార్యక్రమంగా జరుపుకోవాలని ఆంధ్ర రాష్ర ప్రజలకు పిలుపునివ్వడం ఒక మంచి పరిణామమని మేయర్ అన్నారు.

అనంతరం డిప్యూటీ మేయర్ జియ్యని శ్రీధర్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్ మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమ దినోత్సవం సందర్భంగా జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని జివిఎంసి నందు జరుపుకోవడం చాల ఆనందంగా వుందని సంతోషాన్ని వ్యక్తం చేసారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి ప్రధాన ఇంజనీర్ పి.రవి కృష్ణ రాజు, అదనపు కమీషనర్లు డాక్టర్ వై.శ్రీనివాస రావు, ఎస్.ఎస్.వర్మ, ఇతర అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

### చుక్కల్లోకి సినిమా చంద్రుడు

కొన్న ప్రతిసారీ నా దగ్గర డబ్బులు తీసుకునేవారు. ఆయన మరణం నా జీవితంలో తీరని లోటు" అని నాటి సంగతులను ఓ సందర్భంలో గుర్తుచేసుకున్నారు.

**ఆ సంఘటన జీవితంలో మర్చిపోలేను..**

"నాకు నాగేశ్వరరావుగారితో ఎక్కువగా సినిమా అవకాశాలు వచ్చాయి. మేమిద్దరం కలిసి 40 సినిమాలు చేశాం. ఒకేలా ఉండటం వల్ల బహుశా ఆయన పక్కన నన్ను తీసుకునేవారేమో. ఇక, రామారావుగారితో పెద్దగా నటించే అవకాశం రాలేదు. అయితే ఓసారి ఎన్టీఆర్ సినిమా కారణంగా నాకు చేదు అనుభవం ఎదురైంది. అది నా జీవితంలో మర్చిపోలేను. ఆయన పక్కన తమ్ముడిగా ముందు నన్ను అనుకుని చివరి నిమిషంలో బాలకృష్ణను తీసుకున్నారు. ఆ క్షణం ఎంతో బాధపడ్డా. అయితే, ఆ తర్వాత అదే సినిమా తమిళంలో రీమేక్ చేసినప్పుడు ఎంజీఆర్ పక్కన తమ్ముడిగా చేసే అవకాశం లభించింది. ఎన్టీఆర్ సినిమా సెట్‌లో జరిగిన ఘటన వల్లే.. నాకు ఎంజీఆర్ సినిమాలో నటించే అవకాశం వచ్చింది. ఆ సినిమాతో నాకు తమిళంలో బ్రహ్మాండమైన పేరు వచ్చింది" అని చంద్రమోహన్ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు.

ఆయన ఒక హీరో.. ఒక కమెడియన్.. ఒక క్యారెక్టర్ ఆర్టిస్ట్.. పిల్లలకు తండ్రి... ఇలా చెప్పుకొంటూ పోతే చంద్రమోహన్ ఒక సహజ నటుడు. నీరు ఏ పాత్రలో పోస్తే, దాని ఆకారాన్ని సంతరించుకున్నట్లు చంద్రమోహన్ కూడా ఆ పాత్రలో ఇమిడిపోతారు.. కలిసిపోతారు.. అందులో మమేకమై మన హృదయాలకు దగ్గరవుతారు.

**హీరో అయితే ఫైట్లే చేయాలా ఏంటి?**

చలం, పద్మనాభం, రాజబాబు కమెడియన్లుగానే కాక కథానాయకులుగానూ రాణించారు. కానీ, హీరోయిజంతోపాటు కామెడీ కూడా చేయగల నటుడిగా తనని తాను నిరూపించుకున్నారు చంద్రమోహన్. 'కొంటె కాపురం', 'సీతాపతి సంసారం', 'గోపాలరావుగారి అమ్మాయి', 'పక్కింటి అమ్మాయి', 'ఇంటింటి రామాయణం', 'రాధాకల్యాణం' తదితర చిత్రాలు చూస్తే, చంద్రమోహన్ చక్కటి హాస్యాన్ని పండిస్తూనే తన స్థాయి తగిన హీరోయిజాన్ని ఆయా పాత్రల్లో చూపించారు. ఇక '16ఏళ్ల వయసు'లో అవిటి వ్యక్తిగా, కాస్త తింగరతనం కలగలిసిన గోపాలకృష్ణ పాత్రలో చంద్రమోహన్ నటన తెలుగు ప్రేక్షకులను కట్టిపడేసింది. తాను ఇష్టపడే మల్లి మరొకరిని ఇష్టపడుతోందని తెలిసిన తర్వాత చంద్రమోహన్ పలికించే హావభావాలు సినిమాలో లీనమైన ప్రతి ప్రేక్షకుడిని కన్నీళ్లు పెట్టిస్తాయి. తమిళంలో ఇదే పాత్రను చేసిన కమల్‌హాసన్ చంద్రమోహన్ నటనకు ఫిదా అయిపోయారంటే అర్థం చేసుకోవచ్చు.

**చంద్రమోహన్ ఏదైనా చేస్తారు!**

చిత్ర పరిశ్రమలో నటుడిగా ప్రయాణం మొదలు పెట్టిన తర్వాత చాలా మంది ఏదో ఒక విషయంలో ప్రతిభను కనబరుస్తారు. అంటే యాక్షన్ హీరో, ఫ్యామిలీ స్టార్, కమెడియన్ ఇలా ఏదో ఒక దానిలో ఇమిడిపోతారు. 'చంద్రమోహన్ ఇలాంటి పాత్రలే చేస్తాడు' అని కాకుండా 'ఎలాంటి పాత్ర అయినా చేస్తాడు' అని అనిపించుకున్నారు. 'అన్ని పాత్రలకు సరిపోతున్నావు. ఏదోక రోజు మంచి అవకాశాలు వస్తాయి. అప్పటివరకూ వచ్చిన ప్రతి అవకాశాన్ని వదలకు' అని శోభన్‌బాబు ఇచ్చిన సలహానే 'సిరిసిరి మువ్వ'లో సాంబయ్యగా కనిపించినా, 'కురుక్షేత్రం'లో అభిమన్యుడిగా వీరవిహారం చేసినా, 'ప్రాణం ఖరీదు'లో మూగవాడిగా అద్భుత నటన కనబరిచినా మనకు ఆ పాత్రలే కనపడతాయి తప్ప చంద్రమోహన్ కనిపించరు. 'రామ్ రాబర్ట్ రహీమ్'లో కృష్ణ, రజనీకాంత్ యాక్షన్‌తో అదరగొడితే, చంద్రమోహన్ తన డిక్షన్‌తో అలరించారు. 'పక్కంటి అమ్మాయి' మనసు దోచేందుకు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంతో కలిసి చంద్రమోహన్ చేసే హంగామా ఎంత సహజంగా ఉంటుందో మాటల్లో చెప్పలేం.

**అందరిలో ఒకడు.. కానీ, గుర్తుండిపోతాడు!**

చంద్రమోహన్ తన కెరీర్‌లో ఫలానా పాత్రల కోసమేనని గిరిగీసుకుని కూర్చొలేదు. అగ్ర కథానాయకుడు ఏయన్నార్, కృష్ణ వంటి హీరోల చిత్రాల్లో నటిస్తూనే, మరోవైపు అప్పుడు చిత్ర పరిశ్రమలో స్టార్‌లుగా ఎదుగుతున్న చిరంజీవి, నాగార్జున, వెంకటేష్, బాలకృష్ణ వంటి హీరోల చిత్రాల్లో వారి స్నేహితుడి పాత్రల్లోనూ మెప్పించారు. దర్శక-రచయితలు ఆయనకు రాసిన పాత్రలకు వందశాతం న్యాయం చేసేవారు. 'ప్రతి ఘటన'లో లాయర్ గోపాలకృష్ణగా, 'శ్రీ షిర్డీ సాయిబాబా'లో నన్వలిగా, 'ఆదిత్య 369'లో 'తెనాలి రామకృష్ణగా' చంద్రమోహన్‌ను తప్ప మరొకరిని ఊహించుకోలేం. 'పెద్దరికం'లో తన తండ్రికి తెలియకుండా పెళ్లి చేసుకుని జగపతిబాబుకు దొరికిపోయినప్పుడు చంద్రమోహన్ పలికించే హావభావాలు ఎంతగానే అలరిస్తాయి.

**కాలంతో మారిన చంద్రమోహన్**

కాలంతో పాటు ప్రతి మనిషీ మారాల్సిందే. అందుకు నటీనటులు ఏమీ అతీతులు కాదు. చంద్రమోహన్‌కు ఆ విషయం బాగా తెలుసు. అందుకే 50 ఏళ్ల పాటు ఇండస్ట్రీలో నటుడిగా కొనసాగారు. వయసుకు తగిన పాత్రలను ఎంపిక చేసుకోవాల్సిన సమయం వచ్చిందని అర్థం చేసుకున్నారు. 90వ దశకం నాటికి హీరో, కమెడియన్ పాత్రలకు నెమ్మదిగా స్వస్తి పలికి, తండ్రి పాత్రలు చేయడం మొదలు పెట్టారు. 'కలికాలం'తో మొదలైన ఆ ప్రవాహం.. చివరి వరకూ కొనసాగింది. 'గులాబీ'లో కొడుకు అతడి స్నేహితులతో కలిసిపోయే తండ్రిగా ఎంతగా అలరించారో, 'ఆమె'లో ఇద్దరు కూతుళ్లకు తండ్రిగా, పరిస్థితులకు తలవంచే మధ్యతరగతి ఉద్యోగిగా అంతే భావోద్వేగాలను పంచారు. 'నిన్నే పెళ్లాడతా'లో ఆయిల్ పుల్లింగ్ చేసినా, 'ప్రేమించుకుందాం రా'లో పేపర్ వేసే వాడితో గొడవ పడినా ఆయనకే చెల్లింది. 'తమ్ముడు', 'మనసంతా నువ్వే', 'నువ్వు నాకు నచ్చావ్', 'నువ్వే నువ్వే', 'సంతోషం' ఇలా చెప్పుకొంటూ పోతే, ఒక కుటుంబరావు, ఒక శేఖరం, ఒక చంద్రం కనిపిస్తారు.

**ఆవారా కొడుకు.. ఆవేదన పడే తండ్రి..**

'7/జీ బృందావనకాలనీ' 2004లో యువ హృదయాలను కట్టిపడేసిన చిత్రం. ఇందులో రవి తండ్రి పాత్రలో చంద్రమోహన్‌ను తప్ప మరొకరిని ఊహించుకోలేం. అటు చదువు చదవకుండా, ఇటు పని చేయకుండా బాధ్యత లేకుండా తిరిగే కొడుకు పట్ల ఒక సగటు తండ్రి పడే ఆవేదన చంద్రమోహన్ తన నటనతో ఆవిష్కరించిన తీరు నభూతో.. ఎందుకంటే, ఇప్పటికీ మీమర్స్‌కు ఆ పాత్ర ఒక అసెట్. కొడుక్కి ఉద్యోగం వచ్చిన తర్వాత తన భార్యతో 'ఇంకొకసారి నా కొడుకుని ఎవరైనా పనికిమాలినవాడు అంటే ఊరుకోను' అంటూ ఆయన పలికే సంభాషణలు ప్రతి యువకుడితోనూ కన్నీళ్లు పెట్టించాయి. ఇక 'రణం', 'ఢీ', 'కృష్ణ', 'లౌక్యం' తదితర చిత్రాల్లో కొడుకు వల్ల ఇబ్బందులు పడే సగటు తండ్రి పాత్రలో నవ్వులు పంచారు.

**మిమిక్రీ ఆర్టిస్టుకి దొరకని సహజ నటుడు**

ఒకరి నటనను, వారి వాయిస్‌ను అనుకరించడం మనం చూస్తూనే ఉంటాం. చాలా తక్కువ మంది నటులను మాత్రమే ఎవరూ అనుకరించలేరు. ఒక నటుడిని అనుకరించాలంటే అతడిలోని నటనాపరమైన ఒక మేనరిజం పట్టుకోవాలి. అలాంటి మేనరిజాలేమీ లేకుండా పాత్రకు తగ్గట్టు మారిపోతుంటే ఆర్టిస్టను ఇమిటేట్ చేయడం కష్టం. అలా మిమిక్రీ ఆర్టిస్టుకు కూడా దొరకని నటుడే చంద్రమోహన్. అందుకే ఆయన సహజ నటుడు అయ్యారు.

విశాఖ సమాచారమ్

ఆదివారం 12-11-2023

# పాత్రికేయ శలభాలు

స్వాతంత్ర్యానికి పూర్వంనుండి మనదేశంలో పాత్రికేయులు పేదవాళ్లుగానే మిగిలిపోయారు. ఈ వ్యవస్థను చక్కదిద్దేందుకు కేంద్రప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేసింది. వాటి ఫలితంగా మాజీ న్యాయమూర్తులచే జర్నలిస్టుల స్థితిగతులను పరిశీలించి వారికి అనువైన విధానాలు రూపొందించేందుకు కమీషన్లు ఏర్పాటు చేశారు. జస్టిస్ మతీజియా వేజ్‌బోర్డు, జస్టిస్ పాలేకర్ అవార్డు ట్రిబ్యునల్ వంటివి జర్నలిస్టుల జీవితాలపై అధ్యయనం చేసి పత్రికా యాజమాన్యాలు వారికి ఇవ్వవలసిన జీతాల స్థాయిని నిర్దేశించాయి. వాటిఫలితంగా చాలామంది జర్నలిస్టులకు కనీస వేతనాలు చెల్లించడం ప్రారంభమైంది.

ప్రధాన కార్యాలయాలకు అనుసంధానంగా ఉండే విలేఖరులు, సబ్ ఎడిటర్లు, ప్రూఫ్ రీడర్లు, ఎడిటర్లకు నిర్దేశించిన వేతనాలు చెల్లించడం బాగానే జరుగుతోందని గాని గ్రామీణ ప్రాంతాలలో పనిచేసే విలేఖర్లకు రకరకాల హోదాలు నిర్ణయించి న్యూస్ కంట్రీబ్యూటర్లుగాను, స్ట్రింగర్లుగాను, పిలుస్తూ వారికి నామమాత్రపు చెల్లింపులు చేస్తున్నారు. స్థానికంగా చురుకైన స్వభావం కలిగి ప్రజాసమస్యల పట్ల స్పందించే గుణం కలిగిన యువకులు గ్రామీణ విలేఖరులుగా 70 ఏళ్ల నుండి పనిచేస్తూ ఎదుగూబొదుగూ లేకుండా ఉన్నారు. అయితే వీరికి ప్రకటనల సేకరణపై కమీషన్ చెల్లిస్తూ కొన్ని పత్రికలు ఆదాయాన్ని కూడా పెంచుకుంటుండగా మరికొన్ని పత్రికలు కేవలం రిటైనర్ అలవెన్స్ పేరుతో నామమాత్రపు గౌరవ భృతిని చెల్లిస్తున్నాయి.

గ్రామాలలోను, పట్టణాలలోని వివిధ ప్రాంతాలలోను కంట్రిబ్యూటర్లుగా పనిచేస్తున్న వారు తొలుత గౌరవప్రదమైన ఆదాయ మార్గాలను అవలంభించేవారు. సంఘంలో గౌరవం వార్తల ద్వారా ప్రచారం పొందినవారి అభిమానం వారికి తృణమో, ఫణమో లభించేలా చేసేవి. రానురాను పత్రికారంగం విస్తరించడంతో ఇటువంటి పాత్రికేయ ప్రతినిధుల సంఖ్య విపరీతంగా పెరిగింది. తామంత తాముగా పత్రికారంగంలో ప్రవేశించి వివిధ మార్గాలలో తమ పనితనాన్ని ప్రదర్శించి సంపాదించుకునే మార్గాలను కొందరు ప్రవేశపెట్టారు. తప్పులు చేసేవారిని, లంచగొండులను, నేరస్థులతో సంబంధాలు నెరిపే అధికారులను వీరు ఆదాయ మార్గాలుగా ఎంచుకున్నారు. నేరస్థులు కూడా తెలివిగా విలేఖరులను వినియోగించుకొని వారికి తగినంత ఆదాయం చూపడం మొదలైంది. ఈ రంగంలోకి జర్నలిజం చదివిన యువతీ యువకులు మెట్రో నగరాలలో అధిక సంఖ్యలో ప్రవేశించడమే కాకుండా పాత్రికేయ వృత్తిని వేగవంతం చేస్తూ కొంతమంది నేర సామ్రాజ్యంతో చేతులు కలిపిన సంఘటనలు అనేకం జరిగాయి. కొంతమంది పాత్రికేయ యువతులు రాజకీయ నాయకులతో అనుబంధాలు పెంచుకొని హత్యలకు కూడా గురైన సంఘటనలు కూడా జరిగాయి. ప్రస్తుతం పాత్రికేయులు యాజమాన్యాల చెప్పు చేతల నుండి తప్పించుకొని స్వయంగా పత్రికలు ప్రచురించడం, యూట్యూబ్ ఛానల్స్ ప్రారంభించడం పరిపాటిగా మారింది. పత్రికలలో పనిచేయడం, ప్రతిభను చూపడం సులభసాధ్యమేగాని ప్రచురణలో నిలదొక్కుకోవడం కష్టం అయ్యే సరికి చాలామంది నేరమార్గాలు అన్వేషిస్తున్నారు. వీరు నేరస్థులను తమ పాత్రికేయ ప్రతినిధులుగా ఏర్పాటు చేసుకొని వారి ద్వారా చట్టవిరుద్ధమైన పనులకు పాల్పడుతున్నారు. ఇటీవల కాలంలో విశాఖ నగరంలో నేరసంబంధాల వ్యవహారాలలో అరెస్టైన పాత్రికేయుల గురించి ప్రముఖ పత్రికలలో వివరంగా ప్రచురితమైంది. జైలుకు వెళ్తున్నా, దెబ్బలు తింటున్నా, ఆదాయం రాకపోయినా ప్రజలచే అసహ్యించుకోబడుతున్నా, పత్రికా సమావేశాల నుండి బలవంతంగా గెంటివేయబడుతున్నా చాలామంది ఈ రంగం నుండి వైదొలగలేకపోతున్నారు. గతంలో ఎప్పుడో ఎక్కడో పెద్ద పత్రికలలో పనిచేసినప్పుడు లభించిన గౌరవం, స్టార్ హోటల్ భోజనాలు, బహుమతులు మరిచిపోలేక ఇంకా అవి లభిస్తాయనే ఆశతో దీనంగా కొనసాగుతున్నారు. ఎంత ప్రయత్నించినా ఫలితం దక్కక కొంతమంది గౌరవప్రదంగా ఈ రంగం నుండి నిష్క్రమిస్తుండగా మరో పని చేతకాని అసమర్థతకు లోనైనవారు, పదవి పోయినా ఇంకా దాని ప్రభావం చావని మాజీమంత్రుల మాదిరిగా కొందరు జర్నలిస్టులు మతిస్థిమితం లేక వారు జర్నలిస్టులము కాము అనే భావనను జీర్ణించుకోలేక ఇంకా ఏదో రూపంలో సమావేశాలకు హాజరై అవమానాల పాలవుతున్నారు. పత్రికా ప్రచురణ కర్తలు కూడా పాముచే మింగబడుతున్న కప్పల మాదిరిగా ఆర్థికంగా చితికిపోతున్నప్పటికీ పోయిన నష్టాన్ని తిరిగి రాబట్టుకోవాలనే అమాయకపు ఆశతో ఇంకా నోరు తెరచి కొనసాగుతున్నట్లుగా నటిస్తున్నారు. ఇటీవల కాలంలో హైదరాబాద్‌లో ప్రకటనలు ఇవ్వడం లేదని, డబ్బులు కూడా ఇవ్వడం లేదని కక్ష పెంచుకున్న ఒక యువ పాత్రికేయుడు బి.ఆర్.ఎస్.పార్లమెంట్ అభ్యర్థిని కత్తితో కడుపులో పొడిచి తన ఆవేశాన్ని ప్రదర్శించాడు. శుక్రవారం సాయంత్రం విజయవాడకు చెందిన కళ్లేపల్లి చంద్ర అనే పాత్రికేయుడు కుటుంబాన్ని పోషించుకోలేక, కుమారుడికి హాస్టల్ ఫీజు చెల్లించలేక తాలూకా ఆఫీసు ఎదురుగా చెట్టుకు ఉరి వేసుకొని మరణించడం ఎంతో బాధను కల్గిస్తోంది. గౌరవం లభిస్తుంది, జనం భయపడతారు, డబ్బులు ఊరికే వస్తాయి అనే భ్రమలో ఉన్న వ్యక్తులు పత్రికారంగాన్ని వీడలేక బ్రతకలేక వ్యధా పూరితమైన జీవితాన్ని గడుపుతున్నారు.

# ఏపీ రాష్ట్రం.. జగన్ జాగీరా..?



భీమునిపట్నం (విశాఖ సమాచారమ్): ప్రభుత్వ కార్యక్రమానికి, పార్టీ కార్యక్రమానికి తేడా తెలియని గందరగోళంలో రాష్ట్ర ప్రభుత్వం ఉందా..? ఈ రాష్ట్రనికీ ఏంటీ దుస్థితి అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు ప్రశ్నించారు.

రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమంగా భావించే ఏపికి జగనే ఎందుకు..? కార్యక్రమంలో అధికారులు పాల్గొనాలని ఆదేశాలు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని గంటా నూకరాజు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అసలు ఇది ప్రభుత్వ కార్యక్రమమా..? లేక పార్టీ కార్యక్రమమా..? అని అడిగారు. పార్టీ కార్యక్రమం అయితే ప్రభుత్వ సిబ్బంది పాల్గొనకూడదు అని, ప్రభుత్వ కార్యక్రమమైతే పార్టీ జెండా ఎగరేయకూడదని అన్నారు. కానీ ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి..? కార్యక్రమంలో ప్రభుత్వ సిబ్బంది పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు పార్టీ జెండా ఎగరేశారు. మరి ఇది ఏ రకమైన కార్యక్రమం అని అడిగారు. జాతీయ జెండా ఆవిష్కరిస్తే.. పౌరులు అందరూ సెల్యూట్ చేస్తారు.. మరి పార్టీ జెండా ఎగరేస్తే అధికారులు సెల్యూట్ చేయాలా..? చప్పట్లు కొట్టాల.? అని అన్నారు. ఈ రాష్ట్రానికి ఏమిటీ కర్మ అని ధ్వజమెత్తారు. అదేవిదంగా మానమ్మకం నువ్వే జగన్ అని గతంలో చేసిన కార్యక్రమం వైకాపా పార్టీ నినాదమని, ఆ కార్యక్రమంలో కూడా బలవంతంగా ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అంటించారని చెప్పారు. గ్రామ సచివాల యాలు వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కూడా ప్యాన్ గుర్తు ఉన్న స్టిక్కర్లు పెట్టారు. అలాంటప్పుడు ఇది ఎందుకు ప్రభుత్వ కార్యక్రమం అవుతుందని అన్నారు. ఏది ప్రభుత్వ కార్యక్రమమో.. ఏది పార్టీ కార్యక్రమమో..? సలహాదారులకు కూడా తెలియక పోతే ఎలా అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఇలాంటి దుస్థితి ఏనాడు రాలేదని ఈ సైకో ముఖ్యమంత్రి అయిన తరువాత మాత్రమే ఇలాంటి విపత్కర పరిస్థితులు అధికారులు ఎదుర్కోవలిసి ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు దృష్ట్యా దేశంలో ఉండే ఇతర రాష్ట్రాల ప్రాజాప్రతినిధులు హేళన చేస్తున్నారని అన్నారు. ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు పెట్టడం, విశాఖ జిల్లాలో ఉన్న భూములతో సహా అతి విలువైన భూములను దోచుకోవడం, నాసిరకం మద్యం అమ్మడం, గంజాయి రవాణా చేయడంలో ఉన్న శ్రద్ధ రాజ్యాంగ విలువలను కాపాడటంలో పెడితే రాష్ట్రం పరువుపోకుండా ఉంటుందని అన్నారు. సొంత నియోజకవర్గానికి వెళ్ళేటప్పుడు కూడా బారికేడ్లు లేకుండా వెల్లలేని దుస్థితి ఈ ముఖ్యమంత్రికి వచ్చిందని, అంత గొప్పగా పాలన ఉందని గంటా నూకరాజు ఎద్దేవా చేసారు.

# బాలలకు భద్రత కల్పించి వారి హక్కులను కాపాడుదాం

చైల్డ్ రైట్స్ అడ్వకేసి ఫౌండేషన్ వారు బాలలు హక్కుల వారోత్సవాలు -2023 న పురస్కరించుకొని రూపొందించిన గోడ పత్రికను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసన సభ ఉప సభాపతి శ్రీ కోలగట్ల వీరభద్రస్వామి మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు చేతులు మీదుగా వారి కార్యాలయంలో ఆవిష్కరణ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా కోలగట్ల వీరభద్రస్వామి మాట్లతుడుతో రాష్ట్రంలో బాలల హక్కుల పరిరక్షణ కోసం అందరూ సమన్వయంతో పనిచేయాలని వారి హక్కులుకు భంగం కలగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలనీ, బాలల భద్రతకు,వారి రక్షణ ,సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని. సూచించారు.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం బాలలు విద్యా, వైద్యము కోసం అనేక అభివృద్ధి కార్ర్యమాలను చేపడుతుందని, ప్రాధాన్యత ఇచ్చి అధిక నిదులును కేటాయిస్తుందని తెలిపారు.ముఖ్యంగా పాటశాలల్లో నూతన తరగతులు నిర్మాణం, మరుగుదొడ్లు,త్రాగునీరు, మౌళిక సదుపాయాలు కల్పించడం, డిజిటల్ తరగతులు, ఇంటర్నెట్ సదుపాయాలు, టాబ్ లు పంపిణీ, నాణ్యమైన సమతుల్య పౌస్టిక ఆహారం పంపిణీ,అమ్మఒడి,

విద్యాకనుక, విద్యా దీవెన,నాడు నేడు వంటి మొదలగు అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను విద్యార్థుల కోసము ప్రవేసపెట్టీ వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని తెలిపారు.

బాలలు హక్కులు పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ అప్పారావు మాట్లాడుతూ ఈ నెల 14 నుండి 20 తేదీ వరకు బాలలు హక్కులు వారోత్సవాలు రాష్ట్రమంతటా అందరి సహకారంతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# అధికారి!

(లంచాల తిమింగలాలు!)

ఓ మనిషీ వారిని చూడు  
తిరిగిచూసి నిన్ను నువ్వని తెలుసుకో!  
మానవత్వంతో మసలుకో  
సమాజంలో మంచి నేర్చుకో  
నిన్ను నీవు సరిదిద్దుకో  
ఒకనాడు విద్యావంతుడివై  
ఉద్యోగం లేక ప్రతిరోజూ రోడ్లు  
కొలిచావ్, వేదన పొందావు  
బ్రతుకు తెరువుకోసం  
ఓ పుణ్యాత్ముడి కృపవల్ల  
ప్యూన్‌గా ఆఫీసులో చేరావు.  
అడుగులకు మడుగులొత్తి  
గుమస్తాగిరీ సంపాదించావు.  
అంచెలంచెలుగా అధికారివయ్యావ్!  
లంచాలు మరిగి మంగిల మయ్యావ్!  
ఆఫీసు పనికోసం వచ్చిన  
పాత నీ స్థితి మరచి లంచాలకి వేధించావ్!  
క్రిందనించిపైకొచ్చిన మెట్లుని మరిచావ్!  
అవినీతికిరోధక చట్ట అధికార్లుకి  
అడ్డంగాదొరికావు!సంపాదన చట్టంపాలు  
నువ్వు జైలుపాలు !  
నల్లధనంప్రభుత్వంపాలు  
విధవ స్త్రీకి కడుపిస్తే దాచుకోలేదు  
తీసుకోలేదు! దాస్తే పరువుపోతుంది  
తీస్తే ప్రాణం పోతుంది చందాన  
నీవు అడ్డుగా, అవినీతిగా సంపాదించింది.  
ఎవర్ని సుఖ పెట్టింది?  
దశాబ్దాల క్రితం తెల్లవాడు  
భారతదేశ సంపద కొల్లగొట్టాడు.  
నేడు దొరవైన నీవు  
లంచాల పేరిట దేశాన్ని దోపిడీ చేస్తున్నావు.  
ఇది ఎంతవరకు న్యాయం? ధర్మం!

జి.ఎస్.కె.సాయిబాబా  
సెల్ : 7416511995

# జిల్లాలో 15 సీట్లు గెలవబోతున్నాం-పంచకర్ల రమేష్ బాబు



యలమంచిలి, (విశాఖ సమాచారమ్): మండలంలో హరిపురంలో గల నియోజకవర్గ జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇంచార్జ్ సుందరపు విజయ్ కుమార్ అధ్యక్షతన శనివారం నియోజకవర్గ సర్వసభ్య సమావేశం శ్రీరామదాసు సభాధ్యక్షులుగా నిర్వహించారు. ఈ సమావేశంలో జనసేన ఉమ్మడి విశాఖ జిల్లా రూరల్ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా తొలుత నియోజకవర్గ ఇంచార్జ్ సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ తనకు రాజకీయాలలో అత్యంత సన్నిహితమైన వ్యక్తి పంచకర్ల రమేష్ బాబని, ప్రజారాజ్యంలో ఆయన గెలిచిన తర్వాత తాను టీడీపీలోకి వెళ్ళడానికి ఆయన సలహా తీసుకున్నానన్నారు.జనసేనలో ప్రయాణం అత్యంత కష్టతరమైనదని, తాను టివి ఛానెల్ లలో డిబేట్ కి వెళ్లినప్పుడు ఎన్నో బెదిరింపు ఫోన్ కాల్స్ వచ్చాయని, కానీ ఏనాడు తాను భయపడలేదన్నారు. రమేష్ బాబు లాంటి అనుభవజ్ఞులను జనసేన ఆహ్వానించి భాధ్యత లివ్వడం సంతోషకరమన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో గల పది నియోజకవర్గాల నుంచి జనసేన పార్టీ ఎమ్మెల్యేలుగా గెలిపించడానికి ఒక బృందంగా ఏర్పడి పనిచేయాలని నాయకులకు కార్య కర్తలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పంచకర్ల రమేష బాబు మాట్లాడుతూ వారసత్వంతో కాకుండా జవసత్వాలతో రాజ కీయం చేస్తున్న ఒకే ఒక వ్యక్తి సుందరపు విజయ్ కుమార్ అని అలాంటి ఆయనను నియోజకవర్గ ఎమ్మెల్యే చూడాలని తనకు కుతూహలంగా ఉందన్నారు.

రాష్ట్ర జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ దగ్గర విజయ్ కుమార్ కి మంచి పేరు ఉందన్నారు.టిడిపి-జనసేన పొత్తులో భాగంగా నియోజకవర్గం నుంచి సుందరపు విజయ్ కుమార్ కి సీట్ వస్తుందని ఆయనకు సంపూర్ణ విశ్వాసం ఉందన్నారు.

పలువురు నాయకులు నియోజకవర్గానికి మాజీ ఎమ్మెల్యేగా పనిచేసిన పంచకర్ల రమేష్ బాబు, రాజకీయంగా ఎటువంటి పదవులు లేకపోయిన సుందరపు విజయ్ కుమార్ మానవత్వంతోఎంతోమందికి తానున్నానం టూ చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్య క్రమంలో మాజీ జెడ్పిటిసి జనపురెడ్డి శ్రీనివాసరావు,జనసేన పార్టీ యలమంచిలి టౌన్, రూరల్ అధ్యక్షులు బొద్దపు శ్రీనివాస రావు,లాలం సోమునాయుడు, రాంబిల్లి మండలాధ్యక్షులు పప్పల నూకన్నదొర, మునగపాక పార్టీ అధ్యక్షులు పరశురాం, చోడిపల్లి అప్పారావు,జనసేన నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మోటూరి శ్రీవేణి, సరోజిని, జ్ఞానేశ్వరి, సురేఖ,సర్పంచ్ సన్యాసినాయుడు,సీనియర్ జనసేన నాయకులు గుర్రాల శేఖర్,సమన్వయ కమిటీ మెంబర్ కొఠారు నరేష్, తదితరులు పాల్గొన్నారు.



## సబ్-ఇన్‌స్పెక్టర్ 4 ఏళ్ల బాలికపై అత్యాచారం




రాజస్థాన్‌లోని దౌసాలో 4 ఏళ్ల బాలికపై అత్యాచారం, నిందితుడు సబ్-ఇన్‌స్పెక్టర్ అరెస్ట్

రాజస్థాన్‌లోని దౌసాలో ఒక పోలీసు సబ్-ఇన్‌స్పెక్టర్ నాలుగేళ్ల బాలికపై అత్యాచారం చేసినందుకు అరెస్టు చేయబడ్డారు, ఇది ప్రజల ఆగ్రహం మరియు నిరసనకు దారితీసింది.

శుక్రవారం రాజస్థాన్‌లోని దౌసా జిల్లాలో నాలుగేళ్ల బాలికపై పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ అత్యాచారానికి పాల్పడ్డాడు.

వివరాల ప్రకారం, జిల్లాలోని లాల్సోట్ ప్రాంతం నుండి ఈ సంఘటన నివేదించబడింది, భూపేంద్ర సింగ్ అనే నిందితుడు మైనర్‌ను మధ్యాహ్నం తన గదికి రప్పించి ఆమెపై అత్యాచారం చేశాడని ASP రామచంద్ర సింగ్ నెహ్రా వార్తా సంస్థ కి తెలిపారు.

## 26న రామనారాయణంలో కార్తీక దీపోత్సవం



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో ఈనెల 26వ తేదీన కార్తీకదీపోత్సవం నిర్వహించనున్నట్లు ఎన్సీఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ తెలిపారు .26వ తేదీ ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు ధనస్సు ఆకారంలో 1,116 మంది మహిళా భక్తులతో కార్తీకదీపోత్సవం నిర్వహిస్తామని అన్నారు .మిగిలిన భక్తులంతా తిలకించవచ్చని పేర్కొన్నారు. ఉచితంగా పాసులు కావలసినవారు 7013667600, 9347017144 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## ఉద్యోగాల కోసం దళారులను నమ్మి మోసపోవద్దు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ పరిధిలోని వార్డు సచివాలయాల్లో సహాయకులు, డేటా ఎంట్రీ ఆపరేటర్ల నియామకం చేపడుతున్నట్లు కొంత మంది దళారులు డబ్బులు వసూలు చేస్తున్నారని, నిరుద్యోగులు వారి మాటలు నమ్మి మోసపోవద్దని అదనపు కమిషనర్ ఎస్ఎస్ వర్మ ఒక ప్రకటనలో తెలిపారు. 'జీవీఎంసీలో నాయకుల మేత' శీర్షికతో శుక్రవారం ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. జీవీఎంసీ ఎలాంటి నియామకాలు చేపట్టడం లేదన్నారు. సచివాలయాల్లో సహాయకుల నియామకం చేపట్టాలని గుంటూరుకు చెందిన కన్సల్టెన్సీకి ఎలాంటి దస్త్రాలు పంపించలేదన్నారు. సచివాలయాల్లో వార్డు కార్యదర్శులు, వాలంటీర్లు మాత్రమే పనిచేస్తారని పేర్కొన్నారు.

## ఈ నెల 25, 26, 27 తేదీల్లో... వరుసగా మూడ్రోజుల పాటు తెలంగాణలో మోదీ పర్యటన



ప్రధాని నరేంద్రమోదీ నేడు సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో జరగనున్న మాదిగల విశ్వరూప మహసభకు ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారు. అయితే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం కోసం ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల చివరలో వరుసగా మూడు రోజుల పాటు తెలంగాణలో పర్యటించనున్నారు. రెండో విడత ప్రచారంలో భాగంగా ఈ నెల 25న కరీంనగర్, 26న నిర్మల్ బహిరంగ సభలలో ఆయన పాల్గొంటారు. 27న హైదరాబాద్‌లో రోడ్డు షో నిర్వహించనున్నారు. ప్రధాని మోదీ షెడ్యూల్ ఖరారు కావడంతో బీజేపీ తెలంగాణ నాయకత్వం సభలకు జన సమీకరణ చేసేందుకు సిద్ధమైంది. బీజేపీ 119 నియోజకవర్గాలకు గాను 111 స్థానాల్లో పోటీ చేస్తోంది. జనసేనతో పొత్తు ఉండటంతో జనసేనకు ఎనిమిది సీట్లు కేటాయించింది.


**విశాఖ సమాచారమ్**

**ప్రతులకు, ప్రకటనలకు**


**సెల్: 9393949345**

**8247526179**


## చల్లపల్లి పాత్రికేయుడు ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

### జనసేన కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి లంకిశెట్టి బాలాజీ





చల్లపల్లి పాత్రికేయుడు కళ్లేపల్లి చంద్ర, ప్రక్కన ఆత్మహత్య లేఖ

**మచిలీపట్టణం, (ఆర్ఎన్ఐ):** జర్నలిజమే ధ్యేంగా ప్రతి నిత్యం రేయింబవళ్ళు కుటుంబ సభ్యులను విడిచిపెట్టి ప్రజాస్వామ్యాన్ని కాపాడుతున్న పాత్రికేయుల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వ విధివిధానాలకు చల్లపల్లిలో జరిగిన కల్లేపల్లి చంద్ర ఆత్మహత్య నిలువెత్తు నిదర్శనం అని కృష్ణా జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి లంకిసెట్టి బాలాజీ అన్నారు.

ఎంతో నీతి నిజాయితీతో చల్లపల్లి సిటీకేబుల్ రిపోర్టర్ గా పనిచేస్తున్న కల్లేపల్లి చంద్ర తన కుమార్తెకు హాస్టల్ ఫీజ్ కట్టలేక ఆత్మహత్య చేసుకుంటున్నాను అని సూసైడ్ నోట్ రాసి ప్రభుత్వ కార్యాలయం వద్ద ఆత్మహత్య చేసుకోవటం అత్యంత బాధాకర విషయం అని బాలాజీ అన్నారు. శనివారం మచిలీపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ జనసేన పార్టీ తరపున చంద్ర కుటుంబానికి ఘనంగా నివాళులర్పిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, పిల్లలు చదువులు కోసం రాయితీ ఇవ్వాలని అడుగుతున్న పట్టించుకునే నాధుడు లేకపోవడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ విలేకరులకు ఇళ్ల స్థలాలు ఇస్తున్నామని చెబుతూ ఇప్పుడు మార్కెట్ ధరలో 40% విలేకరులే భరించాలని, యాజమాన్యం నుంచి ఐదు సంవత్సరాలు తక్కువ కాకుండా అక్రిడెషన్ కార్డులు కావాలని, సాధ్యం కానీ సవాలక్ష నిబంధనలు పెట్టి విలేకరుల్ని ఇబ్బంది పెట్టడం సమంజసం కాదని బాలాజీ అన్నారు.

ఆత్మ త్యాగం చేసుకున్న పాత్రికేయుడు చంద్ర కుటుంబానికి ప్రభుత్వ పరంగా కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని జనసేన పార్టీ తరఫున బాలాజీ రాష్ట్ర ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు.

కాగానే జర్నలిజం ఎంతో ఉన్నతమైనదని, రంగుల దీపాల కాంతులని భ్రమించిన కొందరు నిరుద్యోగులు ఈ జర్నలిజం వైపు ఆకర్షితులై అటు ప్రభుత్వ ఆదరణ గాని, ఇటు అధిక శాతం యాజమాన్యాల ఆదరణ లేక ఆరంగుల దీపపు కాంతులలో శలభాల్లా మాడి పోతున్నారని కనుక ఎదుగుబోదుగు లేని ఈ రంగానికి వచ్చి ఇలా ఆత్మ హత్యలకు ఒడికట్టి కుటుంబాలని అన్యాయం చెయ్యొద్దని, ఈ రంగంకంటే మెరుగైన వ్యవసాయకూలీ, తాపీ పనివారు కూడా చక్కని జీవితాలను గడుపుతున్న పిల్లలవిష్యత్ ని ఉన్నతంగా తీర్చిదిద్దు కుంటున్నారని పలువురు సీనియర్ పాత్రికేయులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం ఈ పాత్రికేయుడి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

ఇలా ఉండగా చల్లపల్లి సిటికేబుల్ పాత్రికేయుడు కళ్లేపల్లి చంద్రా కు టుంబాన్ని ప్రభుత్వం ఉదారంగా ఆదుకోవాలని,25 లక్షలు ఆర్థిక సహాయం అందించి పిల్లలకు ఉచిత చదువు, భార్య లేదా అర్హతలు ఉంటే సంతానికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని ఆల్ ఇండియా న్యూస్ పేపర్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (న్యూ ఢిల్లీ ) సీనియర్ ఉపాధ్యక్షులు చలాది పూర్ణచంద్ర రావు, ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్ (ఏ పి జె యు )అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జాలే వాడిదేవా నాయుడు, తూము పార్థసారధి వరప్రసాద్, అదనపు ప్రధానకార్యఫర్శి పెంటపాటి రాజా, ఉపాధ్యక్షులు బండి నాగరాజు లు ఒకప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

## సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపిన గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురెంద్ర



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** అరకులోయ హరిత రిసార్ట్స్ గోష్టి హాల్ ఎదురుగా టూరిజం కార్మికులు చేస్తున్న సమ్మెకు గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర హాజరై మద్దతు తెలుపుతూ టూరిజం యాజమాన్యం తక్షణమే టూరిజం శాఖ. కార్మికుల సమస్యలు పరిష్కారం చెయ్యాలనీ డిమాండ్ చేశారు ఈరోజు నుండి టూరిజం కార్మికులు సంపూర్ణ సమ్మెకు కార్మికులు నడుంబిగించారు.

ఈ సందర్భంగా గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని తక్షణమే టూరిజం బోర్డు సమావేశం పెట్టీ టూరిజం శాఖ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి వివిధ డిమాండ్స్ యాజమాన్యం ముందుంచారు.

గతంలో చేసుకున్న 10-10-2010 సం? లో టూరిజం యాజమాన్యం చేసిన ఒప్పందం అమలు చేయాలి. కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులందరికీ హెచ్.ఆర్ పాలసీని అమలు చేయాలి. సర్వీసు మరియు క్వాలి ఫికేషన్ పద్ధతిలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేసి కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ కార్మికులకు పదోన్నతి కల్పించాలి.డైలీ వేజ్ కార్మికులందరిని అప్కాస్ లో కలపాలి.

కార్పొరేషన్‌లో పనిచేసిన కార్మికులందరికి గ్రాడ్యూటి అమలు చేయాలని పై డిమాండ్స్ అన్ని టూరిజం యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లిన యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తూ కార్మికుల శ్రమ దోపిడి చేస్తుంది.

టూరిజం ఎండి కన్నబాబు గారితో చర్చలు జరిగినప్పుడు 15 రోజుల్లో వారి సమస్యలు పరిష్కారం చేస్తామన్ని హమీ ఇచ్చారు నేటికీ పరిష్కారం చెయ్యలేదు జిల్లా కలెక్టర్ గౌరవ శ్రీ సుమీత్ కుమార్గా రి సమక్షములో యాజమాన్య తరుపున ఇడి గారు కార్మికుల మధ్య జరిగిన ఒప్పందంలో నవంబర్ 5 తేది లోపు మీ సమస్యలు పరిష్కారం చేస్తామన్ని ఇచ్చిన హామీలు గాలికి వదిలేసి మరల బోర్డు మీటింగ్ లో పెట్టి మీకు న్యాయం చేస్తామన్ని మోసం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే కార్మికులు సమ్మె చేయవలసి వస్తుందని తెలిపారు తక్షణమే టూరిజం బోర్డు సమావేశం పెట్టీ టూరిజం కార్మికులు సమస్యలు పరిష్కారం చెయ్యాలనీ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టూరిజం రాష్ట్ర అధ్యక్షుడు పి.గంగరాజు రాష్ట్ర సహాయ కార్యదర్శి వంతల. బాబురావు జిల్లా అధ్యక్షుడు ఆర్.వి. నర్సింహులు వి.అంజాలీరావు, టూరిజం కార్మికులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ఇకపై వాహనాల్లో హెచ్చరిక వ్యవస్థ



దిల్లీ: రోడ్డు ప్రమాదాలను తగ్గించడం కోసం కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వశాఖ మరో అడుగు ముందుకు వేసింది. రోడ్డుపై వెళ్తున్న పాదచారులు, సైక్లిస్టలను వాహనాలు ఢీ కొట్టకుండా సహాయపడే వ్యవస్థను తీసుకొచ్చేందుకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఇన్‌బిల్ట్ 'మూవింగ్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్' సిస్టమ్‌లను కొన్ని కేటగిరీలకు చెందిన ప్రయాణికుల, వాణిజ్య వాహనాల్లో ఉండేలా ప్రతిపాదనలు తీసుకొచ్చింది. ఇది అమలులోకి వస్తే వాహన తయారీ సంస్థలు ఈ వ్యవస్థను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.

మూవింగ్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ అంటే.. పాదచారులు, సైక్లిళ్లపై వెళ్లే వారికి వాహనం సమీపంలోకి వస్తే ఈ సిస్టమ్ వారిని గుర్తిస్తుంది. ఆ సమాచారాన్ని డ్రైవర్‌కు తెలియ జేస్తుంది. ఏదైనా అత్యవసరం అనుకుంటే వెంటనే డ్రైవర్‌ను హెచ్చరిస్తుంది. ఇలా MOIS అందించే సిగ్నల్‌నే కొలిషన్ వార్నింగ్ సిగ్నల్ అంటారు. చీకట్లో క్లిష్టమైన రహదారులపై ప్రయాణిస్తున్నప్పుడు అటుగా పాదచారులు, సైకిళ్లపై వెళ్లే వారిని వాహనం ఢీకొట్టకుండా సిస్టమ్ వెంటనే గుర్తించి సమాచారం అందిస్తుంది. దీంతో డ్రైవర్ వెంటనే జాగ్రత్త పడతారు. దీంతో ప్రమాదాలు సంభవించే అవకాశం తగ్గుతుంది.

ఈ వ్యవస్థను ప్రయాణికుల, వాణిజ్య వాహనాల్లో తీసుకురావాలని కేంద్ర రహదారుల మంత్రిత్వ శాఖ చూస్తోంది. దీని ద్వారా ప్రమాదాలు తగ్గే అవకాశం ఉందని రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ భావిస్తోంది. వాహనకంపెనీలు, ఇతర వర్గాలతో సంప్రదించిన తర్వాత ఈ విధానాన్ని తీసుకురానుంది. గతేడాదిలో భారత్‌లో రోడ్డు ప్రమాదాల సంఖ్య 12 శాతం పెరిగాయి. అంటే ప్రతి గంటకు సగటున 19 మంది మృత్యువాత పడుతున్నారు. ఈ సంఖ్యను గణనీయంగా తగ్గించాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో భాగంగా ఈ వ్యవస్థను కేంద్రం తీసుకురానుంది.

## అదృశ్యమైన కూతురి కోసం తల్లి పోరాటం



ఆ బాలిక వయసు 15 ఏళ్లు.. పేద కుటుంబానికి చెందిన ఆ బాలిక చిన్న వయసు నుంచే కూలి పనికి వెళ్తూ తల్లిదండ్రులకు ఆసరాగా నిలుస్తోంది.. భవన నిర్మాణ కార్మికురాలిగా పని చేస్తోంది.. ఈ ఏడాది సెప్టెంబర్ 15వ తేదీన మధ్యాహ్న భోజన సమయంలో ఆ బాలికను కాంట్రాక్టర్ పిలిచాడు.. కాంట్రాక్టర్‌తో పాటు ఆమె మూడో ఫ్లోర్‌కు వెళ్లింది.. ఆ తర్వాతి నుంచి ఆ బాలిక ఎవరికీ కనిపించలేదు.. తల్లిదండ్రులు ఎంత వెతికినా ఆచూకీ దొరకలేదు.. దీంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు

హర్యానా లోని పానిపట్ జిల్లా హర్దోయ్‌కు సమీపంలోని ఓ గ్రామానికి చెందిన తమ 15 ఏళ్ల కూతురు కనిపించడం లేదని సెప్టెంబర్ నెలలో ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు కూడా నమోదు చేసుకోలేదు. దీంతో ఆమె జిల్లా ఎస్పీని ఆదేశించింది. ఎస్పీ ఆదేశం మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. అయినా విచారణ మాత్రం చేయలేదు. ఎన్ని రోజులైన తమ కూతురి జాడ తెలియకపోవడంతో ఆ మహిళ ఏకంగా రాష్ట్ర హోం మంత్రిని ఆశ్రయించింది. హోం మంత్రి ఆదేశాలతో పోలీసులు సీరియస్‌గా విచారణ జరిపించారు.

బాధిత బాలిక తల్లిదండ్రులు కాంట్రాక్టర్ మీద అనుమానం వ్యక్తం చేశారు. పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని విచారించడంతో అసలు విషయం బయటపడింది. సెప్టెంబర్ 15వ తేదీన మధ్యాహ్నం ఆ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డానని, ఆమె ఎదురు తిరగడంతో ఇటుక రాయితో కొట్టి చంపేశానని చెప్పాడు. మృతదేహాన్ని గోనెలో వేసి దాచానని చెప్పాడు. పోలీసులు కుళ్లిపోయిన స్థితిలో ఉన్న ఆ మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి జైలుకు తరలించారు.

## ఏయూలో జాతీయ విద్య దినోత్సవం నిర్వహణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వ విద్యాలయంలో జాతీయ విద్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఏయూ విద్య విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భారత దేశ ప్రధమ విద్య శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం అజాద్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా విద్య విభాగాధిపతి ఆచార్య టి.షారోన్ రాజు మాట్లాడుతూ భారత దేశంలో విద్య సంస్కరణలకు అవకాశం కల్పిస్తూ విద్య బలమైన ఆయుధంగా నిలుస్తుందని, అందరికీ విద్యను చేరువ చేయడానికి మౌలానా అబుల్ కలాం అజాద్ చేసిన కృషిని విద్యార్థులకు వివరించారు. దేశానికి మౌలానా అబుల్ కలాం అజాద్ సేచిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఆచార్య పాల్ డగ్లస్, ఆచార్య నాగరాజ కుమారి, డాక్టర్ ఎం.వి.ఎస్.ఎస్ ప్రకాష్, డాక్టర్ అజల్ ఫకీర్ అలీ, డాక్టర్ బి.ప్రవీణా దేవి, డాక్టర్ కె.రాము. డాక్టర్ వెనీలా కుమారి, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ విద్యార్థి ఆశయ సాధనకు కృషి చేయాలి




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తల్లిదండ్రుల ఆశయాలు నెరవేరేలా ప్రతీ విద్యార్థి శక్తివంచన లేకుండా కష్టపడి చదవాలని వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ సూచించారు. ఈ మేరకు స్థానిక గాంధీనగరంలోగల ఎస్సీ హాస్టల్‌లో రత్నాకర్ సొంతి నిధులతో చేపట్టిన మరమ్మత్తుల పనులను ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ గతంలో ఎస్సీ హాస్టల్‌ను తాను సందర్శించిన సమయంలో హాస్టల్ విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, హాస్టల్ భవనం శిథిలావస్థకు చేరడం గమినించానని దీంతో తన సొంత నిధులు వెచ్చించి భవనం శ్లాబ్ ప్లాస్టింగ్‌లు, బాత్‌రూంలకు నీటి సరఫరాకు పైపులైన్లు ఏర్పాటు ఇతర సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ఈ పనులన్నీ ఏదో తూతూ మంత్రంగా కాకుండా పూర్తిస్థాయిలో సుమారు 20 ఏళ్లపాటు ఏ ఇబ్బంది లేకుండా పనులు చేయించడం జరిగిందన్నారు. వీటన్నింటినీ వినియోగించుకొని హాస్టల్ చదువుతున్న విద్యార్థులు విద్యలో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ హాస్టల్‌లో చదివిన ఎంతో మంది మంచి స్థానాలకు చేరుకున్నారని గుర్తు చేశారు. అలాగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని రత్నాకర్ కోరారు. అనంతరం డీవీఎంసీ సభ్యులు రత్నాకర్‌కు ఆత్మీయ సత్కారం చేశారు. రత్నాకర్‌కు హాస్టల్ విద్యార్థులు, సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ మోనటరింగ్ కమిటీ సభ్యులు సభ్యులు రేబాక మధుబాబు, అప్పలరాజు, సబ్ రిజిస్ట్రార్ బండారి వెంకటేశ్వరరావు, పోస్టల్ సూపరింటిండెంట్ వైబీ పలాసరావు, ఆళ్ల ప్రవీణ్, బొడ్డపాటి చినరాజారావు, కటారి దేముడు, మొల్లి రమణబాబు, ఇంటి త్రినాధ్, నంబారు రమణ, రేబాక ఇంద్రకుమార్, జి.రమణ, హాస్టల్ వార్డెన్ రామయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# అమెరికా అధ్యక్షుని కలిసిన దేవ పురాణం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం పూర్వవిద్యార్థి, అమెరికాలో స్థిరపడి వయార్టిస్ సంస్థ గ్లోబల్ క్వాలిటీ ఇన్వెస్టిగేషన్స్ హెడ్‌గా సేవలందిస్తున్న డాక్టర్ దేవ పురాణం అరుదైన ఘనతను సాధించారు. ఇటీవల అమెరికా అధ్యక్షుడు శ్వేత సౌధంలో నిర్వహించిన రెండు కార్యక్రమాలలో పాల్గొనే అరుదైన గౌరవాన్ని అందుకున్నారు.అమెరికాలో హెల్త్‌కేర్ రంగంలో వ్యయాన్ని తగ్గించడం అంశంపై చర్చించడానికి దేశ వ్యాప్తంగా స్వల్పసంఖ్యలో నిపుణులను ఆహ్వానించారు. విభిన్న రంగాలకు చెందిన అతికొద్దిమందిని ఆహ్వానించగా వీరిలో ఒకరు దేవ పురాణం కావడం గర్వకారణం. అదే విధంగా ది నేషనల్ మెడల్ ఆఫ్ సైన్స్, ది నేషనల్ మెడల్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ ప్రధానోత్సవంలో సైతం ఆయన ప్రత్యేక ఆహ్వానితునిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షునితో కరచాలనం చేసి, కొద్దిసేపు మాట్లాడే అవకాశం అందుకున్నారు. అదే సమయంలో అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌ను సైతం కలిసారు.

ఇటువంటి అరుదైన, ప్రతిష్టాత్మక కార్యక్రమాలలో భాగమైన తమ విశ్వవిద్యాలయం పూర్వవిద్యార్థి దేవ పురాణంని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఉన్నతంగా ఎదిగిన ఏయూ పూర్వవిద్యార్థులు వర్సిటీకి అతిపెద్ద మానవ వనరులుగా, బ్రాండ్ అంబాసిడర్లుగా నిలుస్తున్నారన్నారు. దేవ పురాణం భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆయన ఆకాంక్ష వ్యక్తంచేశారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయం కెమిస్ట్రీ, ఫార్మశీ విభాగాలలో ఉన్నత విద్యను, పిహెచ్‌డిని పూర్తిచేసిన దేవ పురాణం ఏయూ అంటే అత్యంత ప్రేమను చూపుతారు. తన ఉన్నతికి కారణమైన ఏయూ రుణం తీర్చుకోవాలనే ఉద్దేశంతో ఇటీవల ఫార్మశీ కళాశాల విద్యార్థినుల హాస్టల్ భవనానికి తన తల్లి దండ్రులు లలితా దేవి, కోటిలింగాల మూర్తిల పేరుమీద రూ 50 లక్షలు విరాళం అందించారు. అదే విధంగా కెమిస్ట్రీ విభాగం సమావేశ మందిరాన్ని రూ 10 లక్షల వ్యయంతో పూర్తిస్థాయిలో ఆధునీకరించి ఏయూకి బహూకరించారు. దీనికి పురాణం లెక్చర్ హాల్‌గా ఏయూ పేరుపెట్టింది. భవిష్యత్తులో మరింత సహకారాన్ని అందించడానికి, ఈ విభాగాలను మౌళిక వసతులతో సుసంపన్నం చేయడానికి దేవ పురాణం కృషిచేస్తున్నారు.

# రైతు భరోసా డబ్బులు ఎక్కడ జగన్ రెడ్డి



పరవాడ, (విశాఖ సమాచారమ్): జగన్ రెడ్డి బటన్ నొక్కడం తప్ప డబ్బులు పడలేదనీ ఎప్పుడు రైతు భరోసా పడుతుంది జగన్ రెడ్డి అంటూ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్నా శనివారం పత్రిక ప్రకటన రూపంగా డిమాండ్ చేశారు. రెండో విడత రైతు భరోసా భాగంగా మీరు బటన్ నొక్కి 5 రోజులు అవుతుంది కానీ ఇప్పటి వరకు రైతులు అకౌంట్ లో డబ్బులు జమ కాలేదు. రైతులు అందరూ తీవ్ర ఆందోళన చేస్తున్నారు. మీరు మాటలతో ప్రజల్ని మోసం చేయకుండా ముందు పని చేతల్లో చూపించాలి అని తీవ్రంగా ఖండించారు. ఈ ప్రభుత్వం చేతకాని దద్దమ్మ ప్రభుత్వం అని ప్రజలు అందరికీ తెలిసి పోయింది. ఆంధ్ర ప్రదేశ్ రాష్టం అభివృద్ధి లో 20 సంవత్సరాలు వెనక్కి వెళ్ళి పోయిందని, రాష్ట్రన్ని అప్పులు పాలు చేశారని అన్నారు. ఇలాంటి దౌర్భాగ్య ముఖ్య మంత్రి వలన రాష్టం అట్ట అడుగు స్థానం లో కి పోయింది, రోడ్లు ఎక్కడ చూసినా పెద్ద పెద్ద గుంతలు తో ఉన్నాయి వాటి పైన కనీసం దృష్టి పెట్టక పోవడం మన దురదృష్టం. ఇంకా 6 నెలల్లో ఎన్నికలు రాబోతున్నాయి. ప్రజలు అందరూ జగన్ రెడ్డి ని ఇంటికి పంపించడానికి సిద్ధముగా ఉన్నారని చిన్నా తెలియజేశారు.

# ఏపీలో ఎప్పటికైనా అధికారంలోకి వస్తాం.. డీకే శివకుమార్

ఏపీలో ఎప్పటికైనా అధికారంలోకి వస్తామని కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ అన్నారు. ఉమ్మడి అంధ్రప్రదేశ్ విభజన సమయంలో ఇచ్చిన హామీలకు అనుగుణంగా ప్రత్యేక హెూదా, రాజధాని, ఏపీ అభివృద్ధి అంశాల్లో కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని డీకే శివకుమార్ పునరుద్ఘాటించారు. విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యాలయాన్ని ఆయన శనివారం సందర్శించారు. ఏపీ సీసీ కార్యాలయానికి వచ్చిన కర్నాటక డిప్యూటీ సీఎం కుమార్ కు ఏపీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, రఘువీరారెడ్డి, సుంకర పద్మశ్రీ ఇతర కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డీకే శివకుమార్ మాట్లాడుతూ నిన్న తెలంగాణ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రజలు ప్రభుత్వ మార్పు కోరుకుంటున్నారునీ చెప్పారు. కాంగ్రెస్ వేవ్ అక్కడ నడుస్తుంది.. సోనియా పై విశ్వాసంతో ఉన్నారన్నారు.

రేపు ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఏపీలో కూడా ఏదో ఒకరోజు తప్పకుండా అధికారంలోకి వస్తుందనీ ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో తప్పకుండా ఏపీ ప్రజలు కాంగ్రెస్ నే ఆదరిస్తారన్నారు. నేటి కార్యకర్తలే రేపటి నాయకులు, మంత్రులుగా చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చరిత్రలో అందరూ ఇలా ఎదిగిన వారే అని గుర్తు చేశారు. కుర్చీ కావాలంటే కుర్చీ కోసం పోరాడాలన్నారు. పని చేసేవాడిని జాగ్రత్తగా చూసుకుంటే పార్టీ బలంగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ చరిత్ర దేశ చరిత్ర అన్నారు. పాలిటిక్స్ లో ఎవరూ శాశ్వతం కాదన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. రాజధాని అంశం, ప్రత్యేక హెూదా, అభివృద్ధి అంశాలపై కాంగ్రెస్ ఏపీకి కమిట్మెంట్ ఇచ్చిందన్నారు. దానికి ఎప్పటికీ కట్టుబడి ఉంటామన్నారు. జాతీయ పార్టీలు యాక్టివ్ గా లేకపోవడం ఏపీలో అభివృద్ధి లేకపోవడానికి కారణం గా కనిపిస్తుందన్నారు. ఇండియా కూటమిగా మనతో 26 పార్టీలు కలిసి పనిచేస్తాయన్నారు. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వస్తుందన్నారు. కాంగ్రెస్ కారణంగా దేశం సంయుక్తంగా ఉందన్నారు. నమ్మకాన్ని కోల్పోవద్దు సమస్యలపై పోరాడండని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కలిసి ఆలోచించి పనిచేయాలి అదే గెలుపు కారణంగా ఉంటుందన్నారు.



**జగన్మాత సేవలో డీకే శివకుమార్..**

**ఘనస్వాగతం పలికిన ఆలయ అధికారులు..**

విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి సేవలో కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పాల్గొన్నారు. అమ్మవారి ఆలయానికి శనివారం వచ్చిన ఆయనకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం డీకే శివకుమార్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు డీకే శివకుమార్ కు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ చంద్రశేఖర్, వైదిక కమిటీ సభ్యుడు శంకర శాండిల్య, వేద పండితులు, పురోహితులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# రూ.15 కోట్ల విలువైన ఆభరణాల చోరీ



**దేహ్రాదూన్:** ఉత్తరాఖండ్‌లోని దేహ్రాదూన్‌లో అత్యంత రద్దీగా ఉండే రాజ్‌పుర్ రోడ్‌లో గల ఓ దుకాణం నుంచి రూ.15 కోట్లకు పైగా విలువైన ఆభరణాలను ముగ్గురు సాయుధులు దోచుకుపోయారు. ఈ మేరకు అధికారులు వెల్లడించారు. ఈ సంఘటన జరిగినట్లుగా వారు తెలిపారు. రిలయన్స్ సంస్థకు చెందిన నగల దుకాణంలోని సిబ్బందిని దుండగులు తుపాకీతో బెదిరించి తమ వెంట తెచ్చుకున్న బ్యాగుల్లో ఆభరణాలను నింపుకొని పారిపోయారు.



ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ గా పేరి కామేశ్వరరావు. విజయవాడ గొల్లపూడిలో బాధ్యతలు స్వీకరించారు విజయవాడ, (విశాఖ సమాచారమ్)



విశాఖ తూర్పు నియజకవర్గం 12 వ వార్డు కార్యాలయం వద్ద ఓటర్ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు 11,12వార్డుల,టిడిపి నాయకులు కార్యకర్తలు. విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్)

# దీపావళి విశిష్టత ...... ఈ పండుగ వేళ దీపాలను ఎందుకు వెలిగిస్తారు..



రామాయణంలోనూ దీపావళి ప్రస్తావన ఉంది. పురాణ కథనం ప్రకారం.. భూదేవి, వరహా స్వామికి అసుర సమయంలో జన్మించిన నరకాసురుడు.. శ్రీహరి చేతిలో చావులేని విధంగా తల్లి చేతిలోనే మరణించేలా వరం పొందుతాడు. వరగర్వంతో లోకకంటకుడిగా తయారైన నరకుడు ముల్లోకాలను పట్టిపీడించాడు. నరకాసురుడి బాధలు భరించలేని దేవతలు, మునులు, గంధర్వులు శ్రీహరికి తమ గోడు వెళ్లబోసుకున్నారు. వారి మొర ఆలకించిన శ్రీమహావిష్ణువు ద్వాపర యుగంలో కృష్ణుడిగా అవతరించి సత్యభామతో నరకాసురుని సంహరింపజేశాడు. నరకాసుర సంహారంతో అందరూ అనందంగా పండుగ చేసుకున్నారు. చతుర్దశి నాడు నరకుడు మరణించగా, ఆ తర్వాత రోజు దీపాలు వెలిగించి సంబరాలు చేసుకున్నారు. దీపావళి అంటే దీపాల వరుస అన్ని అర్థం. కొన్ని ప్రాంతాల్లో దీపావళిని ఐదు రోజుల పండుగగా జరుపుకుంటారు. ఆశ్యయుజ బహుళ త్రయోదశితో ప్రారం భమైన దీపావళి వేడుకలు.. కార్తీక శుద్ధ విదియ 'భగినీహస్త భోజనం"తో ముగుస్తుంది.

**ధంతేరాస్ లేదా ధన త్రయోదశి..**

ఆశ్వయుజ బహుళ త్రయోదశినే ధన త్రయోదశిగా జరుపుకుంటారు. ఇంటిని శుభ్రం చేసి, పాత సామాన్లను శుభ్రం చేస్తారు. కొత్తగా కొనుగోలు చేసిన వెండి, బంగారు ఆభరణాలు ఈ రోజున పూజలో పెడితే ధనలక్ష్మి అష్టైశ్వర్యాలను ప్రసాదిస్తుందని విశ్వసిస్తారు. అందుకే ధనలక్ష్మి, కుబేరులను భక్తిశ్రద్ధలతో కొలుస్తారు. బంగారం, వెండి కాకుండా ధన త్రయోదశి రోజు ఏ వస్తువు కొనుగోలు చేసి శుభం జరుగుతుందంటారు. అమృతం కోసం దేవతలు క్షీరసాగరాన్ని మధించినప్పుడు ధన త్రయోదశి రోజునే లక్ష్మీ దేవి ఉద్భవించినట్టు పురాణాలు పేర్కొంటున్నాయి. అందుకే ఈ రోజున తనను పూజించిన వారికి లక్ష్మీదేవి అనుగ్రహిస్తుంది. ఏ వస్తువు ఇంటికి తెచ్చినా అది అమృతభాండం అవుతుందని చాలా మంది నమ్ముతారు.

**ధన్వంతరి జయంతి..**

ఆరోగ్యానికి, ఔషధాలకి అధిపతి అయిన ధన్వంతరి జయంతి కూడా ఈ రోజే. ఆరోగ్యమే మహాభాగ్యం.. అలాంటి మహాభాగ్యానికి అవసరమైన ఔషధకర్త ధన్వంతరి. ఆయన కూడా క్షీరసాగర మథనంలో లక్ష్మీ దేవి, కామధేనువు, కల్పవృక్షం, ఐరావతం లాంటి దివ్యశక్తుల తోపాటు ధన్వంతరి ఆవిర్భవించాడు. ఒక చేతిలో అమృత భాండం, మరొక చేతిలో ఆయుర్వేద గ్రంథంతో పాల సముద్రం నుంచి తరలివచ్చాడు. అందుకే ఆరోగ్యం కోసం, అనారోగ్యాల నుంచి శీఘ్ర ఉపశమనం కలగడానికి ఈ రోజు ధన్వంతరిని కూడా పూజిస్తారు. ధన్వంతరి కూడా శ్రీమన్నా రాయణుని అంశ అని.. ఆయనను పూజిస్తే లక్ష్మీదేవి సంతోషించి అనుగ్రహిస్తుందని అంటారు. అందుకే ఆయుర్వేద వైద్యులు చికిత్స ప్రారంభించేటప్పుడు ధన్వంతరిని స్మరించుకుంటారు. ధన త్రయోదశి



ఆరోగ్యాన్ని, మహాభాగ్యాన్ని కూడా ఇస్తుంది.

**దీపావళి అమావాస్య..**

ఆశ్వయుజ అమావాస్య రోజునే దీపావళి పండగ. ఈ సమయంలో ఇంటిని శుభ్రం చేసి, రకరకాల పిండి వంటలు తయారు చేస్తారు. సంధ్యా సమయంలో గోగు కర్రలకు గుడ్డ పీలికలతో కాగడాలు కట్టి, వెలిగించి, గుమ్మాల్లో నేల మీద కొడుతూ... 'దిబ్బి దిబ్బి దీపావళి, మళ్ళీ వచ్చే నాగులచవితి, పుట్ట మీద జొన్నకర్ర,



పుటుక్కు దెబ్బ! అని పాడతారు. గోగు కర్రల్ని ఎవరూ తొక్కని చోటవేసి, వెనక్కి తిరిగి చూడకుండా కాళ్లు కడుక్కుని లోపలికి వెళ్లి శుభానికి మిఠాయి తింటారు. ఇలా చేస్తే పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుతారని నమ్మకం.

తర్వాత ఇంటిని దీపాలతో అలంకరిస్తారు. మట్టి ప్రమిదలు, నువ్వుల నూనె వాడటం మంచిది. లక్ష్మీదేవికి ఇష్టమైన నువ్వుల నూనెతో దీపాలు వెలిగిస్తే అమ్మ అనుగ్రహం లభిస్తుంది. గుమ్మం, తులసి దగ్గర మాత్రం తప్పనిసరిగా మట్టి ప్రమిదలో నువ్వుల నూనె లేదా ఆవు నేతితో దీపాలు వెలిగించాలి. ప్రదోష సమయంలోనే లక్ష్మి దేవి పూజ చేస్తారు. ధనలక్ష్మి పూజ ఈ రోజు చేస్తే ధన ధాన్యాలు, అష్టైశ్వర్యాలు సంప్రాప్తిస్తాయి. దీపావళి రోజున లక్ష్మీపూజతో తమ వ్యాపారం వృద్ధి చెందుతుందని వ్యాపారులు నమ్ముతారు. కొత్త బంగారు, వెండి ఆభరణాలు పూజలో పెడితే శుభప్రదం.

**భగినీ హస్త భోజనం..**

ఈ రోజును యమ ద్వితీయ, భాయిదూజ్‌గా జరుపుకుంటారు. సోదరులు తన సోదరి చేతి భోజనం తింటే మృత్యు భయాలు తొలగిపోతాయి. సూర్యభగవానుడి కుమారుడు యముడు, అతడి సోదరి యమున. యమి తన సోదరుణ్ని ఎంతగానో అభిమానించేది. నిత్యమూ తన మిత్రులతో గడుపుతూ ఎన్నిసార్లు కోరినా ఏదో ఒక పనితో క్షణం తీరికలేక సోదరికి ఇంటికి యుముడు వెళ్లలేకపోయాడు. ఈ పరిస్థితిలో యమున కార్తీక శుక్ల విదియనాడు తప్పకుండా రమ్మని ఆహ్వానిస్తూ వాగ్దానం తీసుకుంటుంది.

దీనికి యముడు నన్నెవరూ ఇంటికి పిలవరు.. అయినా నా తోబుట్టువ్కైన ఆడపడుచు స్వయంగా, సాదరంగా



ఆహ్వానించింది... కనుక వెళ్లితీరాలి అని నిర్ణయించుకుని వెళ్లాడు. అలా వచ్చిన సోదరుణ్ని చూసి సంతోషించి, అతనికి అభ్యంగన స్నానం చేయించి, తిలకం దిద్ది, స్వయంగా వండిన పదార్థాలను ప్రేమతో కొసరి కొసరి వడ్డించింది. సోదరి ఆతిథ్యానికి సంతోషించిన యముడు ఆమెను వరం కోరుకోమన్నాడు. ఏటా ఆ విధంగానే వచ్చి తన ఇంట విందు స్వీకరించమని కోరింది యమున. సోదరీ, సోదరుల మధ్య అప్యాయతకు ఈ పర్వదినం ఆదర్శంగా నిలుస్తోంది.

**బలి పాడ్యమి..**

దీపావళి మర్నాడు బలిపాడ్యమి. చతుర్దశి నాడు విష్ణుమూర్తి వామనుడి రూపంలో పాతాళానికి అణిచేసిన బలిచక్రవర్తి మళ్లీ భూమ్మీదకి తిరిగివచ్చిన రోజు ఇదేనని చెబుతారు. బలికి పూజలు చేస్తారు. మహారాష్ట్ర వాసులు ఈ రోజును నవ దివస్‌గా భావిస్తారు. గుజరాతీయులకు ఇది ఉగాది. నందగోపాలుడు గోవర్ధన గిరినెత్తి రేపల్లె వాసులను కాపాడిన రోజూ ఇదే.

# 16న కళ్యాణ్‌రామ్‌కు పత్రికాదినోత్సవ పురస్కారం



విజయనగరం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం విజయనగరం జిల్లాశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన గురజాడ స్మారక జిల్లా కేంద్ర గ్రంథాలయలో జరిగే జాతీయ పత్రికా దినోత్సవ వేడుకల్లో అనకాపల్లికి చెందిన సీనియర్ పాత్రికేయులు కాంద్రేగుల కళ్యాణ్ రామ్‌కు జాతీయ పత్రికా దినోత్సవ పురస్కారం ప్రదానం చేయనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ పేర్కొన్నారు. 1964 డిసెంబర్ 22వ తేదీన జన్మించిన కళ్యాణ్‌రామ్ 40 ఏళ్లుగా పాత్రికేయునిగా, సంపాదకునిగా సేవలందిస్తున్నారు.



## ఆంధ్రప్రదేశ్‌లో కమల వికాసం ఎప్పుడో .......!? అవసరం (రాజకీయ పార్టీల చరిత్ర)

సెల్: 8522825622 మూకల సూర్యప్రకాష్

(నిన్నటి తరువాయి)

కానీ! పరిపాలన, రాజకీయ పార్టీని నడిపించటం ఊహకాదు, వాస్తవం. ఏ నిర్ణయం తప్పు అయినా, అనేక విషయాలలో ప్రభావం చూపిస్తుంది. కొన్ని లక్షల మందికి నష్టం జరుగుతుంది. కొన్ని కోట్ల మందిపై ప్రభావం చూపుతుంది. కొన్ని తరాలను దెబ్బతీస్తుంది.

ఎన్.టి.రామారావుగారు ఎన్నో ఆవేశపూరిత పాత్రలలో నటించినట్లుగానే రాజకీయాలలో, పరిపాలనలో ఆవేశపూరిత నిర్ణయాలు తీసుకోవడం వల్ల పార్టీ పరంగా, పరిపాలనా పరంగా ఎన్నో ఎదురుదెబ్బలు తిన్నారు.

అందుకు కారణం తెలుగుదేశం పార్టీకి ఆయనే కర్త, క్రియ, కర్మ. ఆయనకున్న ప్రజాకర్షణే పెట్టుబడి, అందులో ఆయన చెప్పిందే వేదం. చేసేదే నిర్ణయం. ప్రాంతీయ పార్టీలు అంటేనే వ్యక్తిగతం.

రాజకీయ అనుభవం లేకపోవడం, అలాగే వివాస్పద నిర్ణయాలు తీసుకోవడం, మొండిగా వ్యవహరించడం, ముఖ్యంగా ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును ఒక్కసారిగా 3సం.లు తగ్గించడం, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా కరణీకం వ్యవస్థను రద్దు చేయడం వంటి నిర్ణయాల వల్ల చాలా వేగంగా ప్రజాభిమానాన్ని కోల్పోయారు.

అలాగే అధికారం చేపట్టిన 8 నెలల్లోనే పార్టీపై పట్టుకోల్పోడం వల్ల కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రోద్భలంతో గవర్నర్ ఎన్.టి.రామారావును తొలగించి తిరుగుబాటునేత నాదెండ్ల భాస్కరరావును ముఖ్యమంత్రిగా 1983 ఆగస్టు 16న నియమించారు.

దీనికి వ్యతిరేకంగా దేశంలోని అన్ని రాజకీయ పక్షాలను కలుపుకొని ఎన్.టి.రామారావు ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉద్యమం చేయడం ద్వారా కేంద్రం దిగివచ్చి తిరిగి ఎన్.టి.రామారావును నెలరోజుల్లోనే ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించింది.

తెలుగుదేశం 8 నెలల పరిపాలనా కాలంలో ముఖ్యమంత్రిగా మూటకట్టుకున్న ప్రజాగ్రహం కాస్తా ఎన్.టి.రామారావుపై జరిగిన కుట్ర కారణంగా తిరిగి సానుభూతిగా మారింది. ఇదే సరైన సమయంగా భావించి, పార్టీలో ఏర్పడిన చీలికను సరిచేయడానికి వెంటనే 1984లో అసెంబ్లీని రద్దుచేసి పార్లమెంట్ ఎన్నికలతో సమానంగా మధ్యంతర ఎన్నికలకు వెళ్ళిన ఎన్.టి.ఆర్. నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చింది.

ఇందిరాగాంధీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఎన్.టి.రామారావు నేతృత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వంపై అనుసరించిన ప్రజాస్వామ్య వ్యతిరేక విధానం కారణంగానే ఇందిరా గాంధీ హత్యానంతరం జరిగిన ఎన్నికల్లో సానుభూతి కారణంగా దేశంలోని అన్ని ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించినప్పటికీ

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రం తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడమే కాదు, 8వ లోక్‌సభలో 30 పార్లమెంట్ స్థానాలు గెలుచుకొని పార్లమెంట్‌లో ప్రధానప్రతిపక్షంగా అవతరించింది.

ఏది ఏమైనా తెలుగుదేశం ప్రభుత్వంపై కాంగ్రెస్ నాయకత్వం అనుసరించిన అనైతిక విధానం కారణంగానే ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయినప్పటికీ తిరిగి తెలుగుదేశం గెలుపొందింది తప్ప! ప్రజామద్దతు ఉండికాదు.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారతదేశంలో జరిగిన ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలిచింది. ఇందిరాగాంధీ హత్యానంతరం 1984లో 8వ లోక్‌సభకు జరిగిన ఎన్నికల్లో 415 స్థానాలు సాధించడంతో అన్ని రాజకీయ పార్టీలు ఒక అంకెదాటలేదు. ఈ ఎన్నికల్లో బి.జె.పి. కేవలం 2 స్థానాలలో విజయం సాధించింది.

ప్రధాన ప్రతిపక్షంగా అవతరించిన తెలుగుదేశం పార్టీ కొన్ని నెలల ముందు అన్ని రాజకీయ పక్షాల మద్దతుతో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉద్యమం చేసి విజయం సాధించిన అనుభవంతో దేశంలోని అన్ని ప్రతిపక్ష పార్టీలను కలిపి కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా "నేషనల్ ఫ్రంట్" ను స్థాపించారు.

1984వ సం.లో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్యమంత్రిగా ఎన్.టి.రామారావు తీసుకున్న ఏకపక్ష నిర్ణయాలు కారణంగా 5 సం.లలో ప్రజలలో పూర్తి వ్యతిరేకత ఏర్పడి 1989 సం.లో ఎన్నికల్లో తెలుగుదేశం ఘోరంగా ఓడిపోయింది.

ఇక్కడ అందరూ అర్థం చేసుకోవలసింది ఏమిటంటే! 1983 మరియు 1984 సం..లలో తెలుగుదేశం ఘన విజయం సాధించడానికి ముఖ్యకారణం రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా తెలుగుదేశం కనబడటమే (అంటే రాష్ట్రంలో రాజకీయ శూన్యత ఉండటమే) కానీ! పూర్తిగా ఎన్.టి.రామారావు సినిమా గ్లామర్ కాదు. సినిమా ఆకర్షణ కొంతవరకు పనిచేసింది కానీ! అనుభవం లేకపోవడం, అహంకారం కారణంగా ఎంత తొందరగా ఎదిగారో అంత తొందరగా పడిపోయారు.

నాయకుల వ్యక్తిగత జీవితం కూడా ప్రజాజీవితంలో చాలా ప్రభావం చూపిస్తుంది. ఆవేశపూరితంగా తీసుకొనే నిర్ణయాలు వ్యవహారాలు వ్యక్తిత్వాన్ని తెలియజేస్తాయి. స్థిరమైన నిర్ణయాలు కాక చపలచిత్తంతో తీసుకునే నిర్ణయాలు ప్రతిష్టను దిగజారుస్తాయి.

తెలుగుదేశం తిరిగి 1995లో అధికారంలోకి వచ్చింది. కానీ! ఎన్.టి.రామారావు పార్టీ అధ్యక్షునిగా వ్యవహారశైలి, వ్యక్తిగత జీవితంలో లక్ష్మీపార్వతిని రెండవ పెళ్ళి చేసుకోవడం ఇంటా బయట నివురుగప్పిన నిప్పులా వ్యతిరేకత బాగా ఏర్పడింది.

ప్రతిపక్ష నాయకుడుగా అసెంబ్లీలో అడుగుపెట్టను అని 1989 లో ఓటమి పాలైన తరువాత అల్లుడు నారా చంద్రబాబు నాయుడుకి ప్రతిపక్షనేత హోదా ఇవ్వడంతో ఎన్.టి.రామారావు పార్టీ నాయకులపై పట్టుకోల్పోయిన కారణంగా తిరిగి 1995లో అధికారంలోకి వచ్చిన కొన్ని నెలల్లోనే నారా చంద్రబాబు నాయుడు తన మామ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడైన ఎన్.టి.రామారావును పార్టీనుండి బహిష్కరించి, ముఖ్యమంత్రి పదవిని లాక్కున్నారు.

(మిగతా రేపటి సంచికలో)

# 'స్వచ్ఛ దీపావళి - శుభ దీపావళి' ప్రతిజ్ఞ చేద్దాం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్వచ్ఛ భారత్ మిషన్ 2.0 మార్గదర్శకాలలో భాగంగా కేంద్ర గృహ నిర్మాణ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సూచనలకు అనుగుణంగా ప్రజలందరూ రానున్న దీపావళి పండుగను 'స్వచ్ఛ దీపావళి - శుభ్ దీపావళి' గా జరుపుకోవాలని పిలుపునిస్తూ ప్రచారాన్ని ప్రోత్సహిస్తుందని జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మరియు కమిషనర్ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ విషయమై విశాఖ నగరంలో ప్రజల అవగాహన కొరకు కేంద్ర గృహ నిర్మాణ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సూచించిన 'స్వచ్ఛ దీపావళి - శుభ్ దీపావళి' ప్రతిజ్ఞ (URL లింక్ ప్రతిజ్ఞ తీసుకోవడానికి - https://pledge.mygov.in/swachh-diwali-shubh-diwali) ను జివిఎంసి సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తుంది.

విశాఖ నగరంలో దీపావళి వేడుకల సందర్భంగా కాలుష్యాన్ని అరికట్టేందుకు జివిఎంసి అన్ని చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగా దీపావళి పండుగ వాతావరణంలోని గాలి, శబ్దం, ఘన మరియు నీరు వంటి అన్ని భాగాలతో అనుబంధించబడి నందున, ప్రతి కాలుష్యాన్ని విడివిడిగా పరిష్కరించడానికి ఒక ప్రత్యేక బృందంతో GVMC సమగ్ర పద్ధతిలో పనిచేస్తోంది.

పారిశుద్ధ్యానికి సంబంధించి, స్వచ్ఛ దీపావళిపై పౌరులకు అవగాహన కల్పించేందుకు GVMC 08.11.2023న R.K. బీచ్‌లో 'స్వచ్ఛ దీపావళి - శుభ దీపావళి' ప్రచారాన్ని ప్రారంభించింది. మునిసిపల్ కార్మికులను పని సమయంలో సురక్షితంగా ఉంచడానికి మాస్కులు, గ్లోవ్స్, షూలతో కూడిన పర్సనల్ ప్రొటెక్షన్ ఎక్విప్‌మెంట్ కిట్‌లు పంపిణీ చేయబడ్డాయి. కార్మికులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. పగటిపూట 5607 మంది మున్సిపల్ కార్మికులు మరియు రాత్రి సమయంలో 380 మంది కార్మికులు నగరమంతా పరిశుభ్రత కోసం పనిచేస్తున్నారు మరియు దీపావళి తర్వాత మరింత ప్రభావవంతంగా పని చేయాలని కోరారు.

అన్ని సాంప్రదాయ పండుగలను పర్యావరణ హిత పండుగలుగా జరుపుకోవాలని అవగాహన కల్పిస్తూ దీపావళిని "స్వచ్ఛ దీపావళి"గా జరుపుకోవాలని కమీషనర్ పేర్కొన్నారు. ఈ విషయమై నగరం లో జీరో-వేస్ట్ ఫెస్టివల్స్, ఈవెంట్‌లను పర్యావరణ హితముగా జరుపుకోవడానికి NGOలు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్‌లు, వార్డు శానిటేషన్ సెక్రటరీలు, సూపర్‌వైజర్లు, ఇన్‌స్పెక్టర్లు మరియు వాలంటీర్లతో సమావేశాలు నిర్వహించడమైనదని కమీషనర్ తెలిపారు.

# విద్యావ్యవస్థ బలోపేతానికి ఆజాద్ సేవలు ఎనలేనివి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారత విద్యా వ్యవస్థ బలోపేతానికి, పటిష్ఠతకు అబుల్ కలాం ఆజాద్ ఎంతో కృషి చేశారని, తొలి విద్యాశాఖ మంత్రిగా దేశానికి ఎన్నో విశేషమైన సేవలు అందించారని జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ కొనియాడారు. దేశ అభ్యున్నతికి తన వంతు సహకారం అందించారని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థకు ఆజాద్ అందించిన సేవలకు గుర్తుగా దేశంలో ఆయన పేరు మీద ఎన్నో విద్యా సంస్థలను నెలకొల్పారని గుర్తు చేశారు. నేటి తరం యువత అబుల్ కలాం ఆజాద్ అడుగుజాడల్లో నడిచి దేశ అభ్యున్నతికి తమ వంతు కృషి చేయాలని జేసీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం ఉదయం మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ అబుల్ కలాం ఆజాద్ సేవలను కొనియాడారు. ఆజాద్ భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రిగా పని చేశారని, నవంబర్ 11న ఆయన జన్మదినం సందర్భంగా మన దేశంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని, అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. ఆయన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం భారత రత్న ఇచ్చి సత్కరించిందని పేర్కొన్నారు. పిల్లలను పాఠశాలల్లో చేర్పించడాన్ని ప్రోత్సహించారని పాఠశాలలు, కళాశాలల నిర్మాణానికి జాతీయ కార్యక్రమాన్ని ప్రణాళికను రూపొందిం చారని వివరించారు. హిందూ, ముస్లిం వర్గాలలో సామరస్యాన్ని పెంపొందిం చేందుకు వారిలో ఐక్యతను తీసుకొచ్చేందుకు కృషి చేశారని తెలిపారు. ఆజాద్ సేవలు భావిత రాలకు స్ఫూర్తిదాయంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, సీపీవో శ్రీనివాసరావు, జిల్లా మైనారిటీస్ వెల్ఫేర్ అధికారి సిరాజుల్లాహ్, డీఎస్ఓ సూర్య ప్రకాశరావు, డిపిఓ శ్రీనివాసరావు, ఏడి మార్కెటింగ్ యాసిన్, ఏవో ఈశ్వరరావు తదితర జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళ శక్తి పథకం ద్వారా మహిళలకు అనేక ప్రయోజనాలు




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మునగపాక మండలం మునగపాక గ్రామం లో పాటి దిబ్బ ఏరియా లో బాబుషూరిటీ భవిషత్ గ్యారంటీ సూపర్ సిక్స్ కార్యక్రమం శనివారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎలమంచిలి నియోజక వర్గం ఇంచార్జి ప్రగడ నాగేశ్వరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అమలు చేయనున్న మహాశక్తి పథకం గురించి స్థానికులకు వివరించారు. మహా శక్తి ద్వారా మహిళలకు కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు రాష్ట్ర రైతు కార్యదర్శి దాడి ముసిలి నాయుడు నియోజకవర్గం యూత్ అధ్యక్షులు పెంటకోట విజయ్, జిల్లా రైతు కార్యదర్శి మల్ల నరసింగ రావు మండలం తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు ఆడారి జనార్ధన్, మండలం ఆర్గనైజింగ్ సెక్రటరి దొడ్డి రమేష్ ,యూనిట్ ఇంచార్జి లు విల్లూరి నూక నరసింగ రావు, బొడ్డేడ మహేష్, సీనియర్ నాయకులు,మళ్ల నాయుడు, ఎక్స్ ఎం పి టి సి దాడి శ్రీను పాటిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఆడారి అబ్బాయి నాయుడు , చూచుకొండ శంకర్,, శిరసపల్లి యూత్ లీడర్ మద్దాల శ్రీను అరబ్ పాలెం, వార్డు మెంబెర్, పారునాయుడు దాడి అప్పలనాయుడు వాడ్రాపల్లి గ్రామ శాఖ మల్ల శేషు, కోయిలాడ రమణబాబు తిమ్మరాజుపేట సూరిశెట్టి రాము నాగులపల్లి దొడ్డి శివ, అప్పల నరసయ్య మొదలగు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ ప్రభుత్వంలో సామాజిక సాధికారిత బూటకం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సామాజిక, సాధికారిత , అన్న మాటలకు అర్థమే తెలియని జగన్ గ్యాంగ్ సామాజిక సాధికారత అంటూ రాజకీయ దగాకు పూనుకోవడం అన్యాయమనీ తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు వైసీపీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. బడుగు బలహీన వర్గాలకు ద్రోహం చేసిన వైసీపీ ప్రభుత్వము, వైసిపి మంత్రులకు సామాజిక సాధికార బస్సుయాత్ర చేసే అర్హత ఉందా అని ప్రశ్నించారు. ఆయా వర్గాలకు చేసిన ద్రోహం, పాపం ఈ బస్సు యాత్రతో తొలగిపోయి వారు తమని ఆదరిస్తారని వెర్రి భ్రమల్లో ఉన్న జగన్ రెడ్డి, ఆయన మంత్రివర్గంలో ఏ దళితమంత్రికైనా, బీసీ మంత్రుల కైనా, స్వేచ్ఛగా, సొంతంగా నిర్ణయాలు తీసుకునే పరిస్థితి ఉందా? ఆ వర్గాల మంత్రులంతా సజ్జల రామకృష్ణారెడ్డి, వై వి సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విజయసాయిరెడ్డి, ఆడ మన్నట్లు ఆడే తోలుబొమ్మలు కాదా? సొంత నిర్ణయాలు తీసుకోలేని మంత్రులు,దళితులకు, బీసీలకు, మైనార్టీలకు ఎలా న్యాయం చేయగలరని వెంకటరావు ప్రశ్నించారు. కులం పేరున రాజకీయాల నడిపి అధికారం చేజిక్కించుకున్న రాజకీయ పార్టీ వైసీపీ అని, తాను అన్ని కులాలకు ముఖ్యమంత్రిని అన్న విషయాన్ని జగన్ మరిచిపోయి ఒక కులానికే ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్నారని, జగన్ రెడ్డి అన్ని పదవులను ముఖ్యమైనవి రెడ్డి సామాజిక వర్గానికి ఇచ్చి రాష్ట్రాన్ని రెడ్డి అండ్ కో ప్రైవేట్ లిమిటెడ్ గా మార్చారని, ప్రభుత్వం చేసే అవినీతి అక్రమాలు బయటికి రాకుండా నామినేటెడ్ పదవుల్లోనూ, ఉన్నత ఉద్యోగాలను వారికే అవకాశాలు ఇచ్చారని, ఒకే సామాజిక వర్గానికి పదవులు ఇవ్వడమే వారి చెప్తున్న సామాజిక సాధికారత ఇదేనా? ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సబ్ ప్లాన్ నిధులు 1.14 లక్షల కోట్లను దారి మళ్లించి దోచుకున్నారని, ఈ వర్గాలకు ఉన్నత విద్య, విదేశీ విద్య అందకుండా చేశారని వెంకటరావు జగన్ రెడ్డి పై మండిపడ్డారు.వైసీపీ ప్రభుత్వంలో కీలకమైన కార్పొరేషన్లు, సంస్థలకు చైర్మన్లుగా తమ సామాజిక వర్గం వారికి అవకాశం ఇచ్చారని, ఏపీఐఐసీ, ఫైబర్ నెట్, డిజిటల్ కార్పొరేషన్, ఆర్టీసీ, ఏపీఎంఎస్ఐడిసి, పౌరసరఫరాల కార్పొరేషన్, సీడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్, ఆప్కాబ్, స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, స్పోర్ట్స్ అథారిటీ, ఏపీ మార్క్ ఫెడ్, ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్, ఇవన్నీ రాష్ట్ర స్థాయిలో బలమైన కీలకమైన కార్పొరేషన్లు పదవులన్నీ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నాయకులను జగన్ రెడ్డి నియమించారని వెంకటరావు అన్నారు. వైసిపి సామాజిక సాధికారిక యాత్రను ప్రజలు అర్థం చేసుకున్నారని జగన్ రెడ్డి ఏ యాత్రలకు పిలుపునిచ్చిన ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, వారికి చివరికి మిగిలిందల్లా ఇంట్లో కూర్చోవడమేనని వెంకటరావు ఎద్దేవా చేశారు. విలేకరుల సమావేశంలో కాండ్రేగుల సత్యనారాయణ మల్ల శివన్నారాయణ కాయల ప్రసన్నలక్ష్మి సాలాపు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పాపా హోంలో చిన్నారులతో కలిసి దీపావళి సంబరాలు జరుపుకొన్న మంత్రి అమర్నాథ్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక పోలీస్ బ్యారెక్స్ లోని చిన్నారులతో కలిసి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ శుక్రవారం దీపావళి సంబరాలు జరుపుకొన్నారు. చిన్నారులకు క్రాకర్స్ కూడా పంచి పెట్టారు. విజయ్ ధరణ్, సిమ్రన్ హీరో, హీరోయిన్లుగా అరుణ శ్రీ ఎంటర్టైన్మెంట్ బ్యానర్ లో గణపతి రెడ్డి నిర్మాతగా , వీ.జే కన్నా డైరెక్షన్లో రూపుదిద్దుకున్న అన్వేషి సినిమా ఈనెల 17వ తేదీన విడుదల కానుంది. ఈ చిత్ర యూనిట్ మంత్రి అమర్నాథ్ను శుక్రవారం కలిసి పాపా హోమ్ లోని వీధి బాలలతో దీపావళి సంబరాలు జరుపుకునేందుకు ఆహ్వానించారు. సంబరాలు జరుపుకొన్న అనంతరం మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ఈ చిత్ర యూనిట్ అనేక కష్టనష్టాలకు ఓర్చి మారేడుమిల్లి తదితర అటవీ ప్రాంతాలలో అన్వేషి అనే సస్పెన్స్ థ్రిల్లర్ మూవీని నిర్మించిందని చెప్పారు. సినిమా నిర్మాణానికి అయిన ఖర్చు కన్నా, పబ్లిసిటీకి ఎక్కువ ఖర్చు పెడుతున్న ఈ కాలంలో ఈ చిత్ర యూనిట్ అనాథ బాలలలో వెలుగు నింపడం కోసం పాప హోంలో చిన్నారులతో దీపావళి సంబరాలు జరుపుకోవడం సంతోషంగా ఉంది అన్నారు. ఈ చిత్రం విజయవంతం కావాలని కూడా మంత్రి అమర్నాథ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాపా హోం వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ నగర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖ నగర ప్రజలందరు ప్రతి ఇంటిలో హరిత దీపావళిని పండుగను ఆనందంగా జరుపుకోవాలని, అందరికి దీపావళి పండుగ శుభాకాంక్షలను విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మరియు కమీషనర్ శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటా దీపావళి పండుగను ఆనందాల హరివిల్లుగా, మట్టి ప్రమిదల దీపాలతో, పువ్వులతో, సౌర విద్యుత్ దీపాలతో ఇంటిలో అలంకార ప్రాయంగా "స్వచ్ఛ దీపావళి - శుభ దీపావళి" జరుపుకోవాలని ప్రతి ఒక్కరికి హృదయపూర్వక శుభాకాంక్షలను తెలిపారు. దీపావళి పండుగ నాడు పెద్ద పెద్ద శబ్దాలతో, కాలుష్యం విరజిమ్మే పొగతో కూడిన మతాబులను, టపాసులతో కాకుండా పర్యావరణ హితపరమైన వస్తువులతో దీపావళి పండుగను జరుపుకోవాలని సూచిస్తూ దీపావళి పర్వదిన శుభాకాంక్షలను తెలిపారు.

# ఫుట్పాత్ వర్క్ దగ్గరుండి పర్యవేక్షిస్తున్న పీతల గోవింద్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈరోజు విశాఖ తూర్పు నియోజకవర్గం జీవీఎంసీ 22వ వార్డులో వార్డు పర్యటనలో భాగంగా వెలుతూ చూస్తూ శివాజీ పార్క్ రోడ్ లో గల శివాజీ పార్క్ రోడ్డు నుంచి ఎంవీపీ భవన్ వరకు ఫుట్పాత్ వర్క్ జరుగుతుంది ఈ వర్క్ లో నాణ్యత లేదు అని గమనించి వేణు వెంటనే ఏఈకి ఫోన్ చేసి దగ్గరుండి వర్క్ ను సరి చేయడం జరిగింది కార్యక్రమంలో పీతల గోవింద్ డైరెక్టర్ ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ & 22వ అధ్యక్షులు , ఏఈ సచివాలయం కన్వీనర్ ఒమ్మి రమేష్ గారు , జీవీఎంసీ కాంట్రాక్టర్ వర్కర్స్ పాల్గొన్నారు.

## స్పేస్ మార్షల్ ఆర్ట్స్‌లో నిరంజన్ ప్రసాద్ కు కాంస్యం



విజయనగరం: జాతీయ స్థాయి స్పేస్ మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో విజయనగరం జిల్లా కు చెందిన నిరంజన్ ప్రసాద్ కాంస్య పథకం సాధించాడు. ఈ నెల 7 నుంచి 9వరకు గోవాలో జరిగిన పోటీల్లో 216 మంది పాల్గొనగా, జిల్లాకు చెందిన నిరంజన్ మూడవ స్థానంలో నిలిచాడు. ఆంధ్రప్రదేశ్ నుంచి 8 మంది బాలురు, 8 మంది బాలికలు ఈ పోటీల్లో పాల్గొన్నారు. 58 కేజీల విభాగంలో కాంస్య పథకం సాధించిన నిరంజన్ ప్రసాద్ ను సెట్విజ్ సీఈవో రాంగోపాల్ తో బాటు పలువురు అభినందించారు.

## ఈ నెల 12 నుండి 17 వరకు నాగుల చవితి ఉత్సవాలు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గవరపాలెం దిబ్బవీధి శ్రీ నాగేంద్ర స్వామి ఆలయం వద్ద ఈ నెల 12వ తేదీ నుండి 17వ తేదీ వరకు నాగుల చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ అధ్యక్షుడు బొడ్డేడ రోషన్, కోశాధికారి కొణతాల త్రినాధ తెలిపారు. ఈ నెల 12న ఆలయం వద్ద దీపాలంకరణ, 13న అమృతవర్షిని వారి ఆధ్వర్యంలో కోలాటం, 14న అఖండ దీపారాధన, 15న అన్నమాచార్య అమృత వర్షిని వారిచే కోలాటం, 16న పెదరామ దేవస్థానం వారి తోడ పెద్దు సేవ గరిడి, పండు ఎంటర్ప్రైజెస్ వారిచే డ్యాన్స్ బేబీ డ్యాన్స్, తేజస్విని నృత్య దర్శని వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన, సీతారామ దేవస్థానం దిబ్బ వీధి భజన బృందంచే భజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## ఆజాద్ స్ఫూర్తితో దేశాభివృద్ధికి కృషి చేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** విద్యావేత్త, స్వాతంత్ర సమరయోధుడు, లౌకికవాది అయిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్ఫూర్తితో దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పిలుపునిచ్చారు. అబుల్ కలాం ఆజాద్ జన్మదినాన్ని పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన జ్యోతి వెలిగించి ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. కలెక్టర్ మాట్లాడుతూ భారతరత్న కలాం భారతదేశ తొలి విద్యామంత్రిగా పనిచేశారని, ఆయన రూపొందించిన విద్యా విధానం దేశ అభివృద్ధికి తోడ్పడిందన్నారు. సమైక్యతా వాదైన ఆజాద్ దేశ విభజనను తీవ్రంగా వ్యతిరేకించాలన్నారు. మతసామరస్యాన్ని అందరూ పాటించాలని ఆయన ఆచరించి చూపించారన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి మాట్లాడుతూ కలాం భారత స్వాతంత్రోద్యమంలో లో పాల్గొన్న నాయకులలో ఒకరుగా అభివర్ణించారు. ఆయన 1888 నవంబర్ 11వ తేదీన మక్కాలో జన్మించారని చెప్పారు. ఆయన గొప్ప రచయిత, పాత్రికేయుడు, ఉర్దూ కవి అని కొని ఆడారు. కలాం వంటి గొప్ప వ్యక్తులను గుర్చి తెలుసుకొని వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలనాధికారి ఏ. శ్రీనివాసరావు, మైనారిటీ సంక్షేమ శాఖ జిల్లా విస్తరణ అధికారి ఏ.ఎస్. ప్రవీణ, తదితరులు పాల్గొన్నారు.

## టూరిజం ఉద్యోగుల న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఉద్యోగులు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై నేటి నుండి ఎపి టూరిజం కాంట్రాక్ట్, మ్యాన్‌ఫవర్, డైలీవెజ్ ఎంప్లాయిస్ & వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె నిర్వహిస్తున్నారు. టూరిజం కార్పొరేషన్ యాజమాన్యం సంఘం ప్రతినిధులతో చర్చించి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని సిఐటియు విశాఖ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది.

కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ రెగ్యులరేజ్ చేస్తామని, సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తామని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గారి హామీ నేటికి అమలు కాలేదు. హెచ్.ఆర్.పాలసీ అమలు చేయాలని, ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, చనిపోయిన వారి దహన సంస్కారాలకు 25వేల రూలు చెల్లించాలని, గ్రాడ్యూటీ అమలు చేయాలని, బ్యాక్‌లాగ్ పోస్టుల్లో గిరిజనులనే నియమించాలని, టూరిజం భవనాలకు మరమ్మత్తులు నిర్వహించాలని, ఏజెన్సీ కార్మికులకు బస్ పాస్, ఏజన్సీ అలవెన్స్, వాషింగ్ అలవెన్స్ పెంచాలని, యూనిఫారమ్స్ ఇవ్వాలని, టూరిజం యూనిట్‌లతో ప్రత్యేక డివిజన్ ఏర్పాటు చేయాలని యూనియన్ డిమాండ్ చేస్తోంది. వీటిని వెంటనే పరిష్కరించాలని సిఐటియు విశాఖ జిల్లా కమిటీ కోరుతున్నది.

అరకు, బోర్రా అనంతగిరి, టైడా తదితర ప్రాంతాల నుండే టూరిజం కార్పొరేషన్‌కు అత్యధిక ఆదాయాలు వస్తున్నాయి. ఇక్కడ పనిచేస్తున్న ఉద్యోగుల్లో 90% మంది గిరిజనులే ఈ ప్రాంతం నుండి ఆదాయాలు తీసుకుపోవడం తప్ప ఈ ప్రాంత గిరిజన కార్మికుల సమస్యలను యాజమాన్యం పరిష్కరించటం లేదు. వెంటనే ప్రభుత్వం, యాజమాన్యం వీరి సమస్యలు పరిష్కరించి సమ్మెను నివారించాలని సిఐటియు విశాఖ జిల్లా కమిటీ కోరారు.


# శ్రీ ప్రకాష్ లో ఘనంగా ముగిసిన రిమ్ జిమ్ వేడుకలు



**నక్కపల్లి/పాయకరావుపేట, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం పాయకరావుపేట లో గల శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల నందు గత 5 రోజులుగా నిర్వహిస్తున్న రిమ్ జిమ్ - 2023 ముగింపు కార్యక్రమం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల తుని, పాయకరావుపేట, అన్నవరం విద్యార్థులు సుమారు 4500 మందికి సాహిత్యం, సంగీతం, ఆటలు , క్రీడలు, లలిత కళలు, థియేటర్ ఆర్ట్స్, సైన్స్ వంటి అనేక అంశాల మీద జూనియర్, సబ్ జూనియర్, సీనియర్, సూపర్ సీనియర్ విభాగాలలో 29 రకాల పోటీలు నిర్వహించి అతిధులు గా విచ్చేసిన కార్యనిర్వాహణ అధికారి, శ్రీ వీర వెంకట సత్యన్నారాయణ స్వామి వారి దేవస్థానం, అన్నవరం, ఎస్. సూర్య చంద్ర శేఖర్ ఆజాద్, సీనియర్ మరియు సూపర్ సీనియర్ విభాగాలలో గెలుపొందిన విజేతలకు, పాయకరావుపేట ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ , అప్పలరాజు సబ్ జూనియర్ మరియు జూనియర్ విభాగాలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ దినోత్సవం నాడు ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాల అతిధులకు ఏర్పాటు చేసిన **చర్చావేదిక- ఉపాధ్యాయుల బోధన ద్వారా విద్యార్థి అభ్యసన సులభతరమా? లేక సహచర విద్యార్థుల ద్వారా నేర్చుకొనుట సులభతరమా?** అనే అంశంపై బాల అతిధులు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. ఈ సందర్భంగా ఎస్. సూర్య చంద్ర శేఖర్ ఆజాద్ విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండే విజయాలను అలవాటు చేసుకుంటే వారి జీవితంలో విజయాలు సులభతరమవుతాయని, స్కూల్ స్థాయిలో ఉండే స్నేహితులని ఎప్పటికీ వదలకుండా చివరి వరకు స్నేహబంధాన్ని కొనసాగించాలని అదే మన జీవితంలో నిజమైన సంపదగా నిలుస్తుంది అని, చదువుతోపాటుగా మనం నేర్చుకోవాల్సిన విషయాలు అనేకం ఉన్నాయని, సమాజం మరియు స్నేహితుడు ఈ రెండు నేర్పే మంచి విషయాలు జీవితంలో మనల్ని ఎంతో ఎత్తుకు తీసుకువెళ్తాయని తెలిపారు. మరొక అతిధి పి.అప్పలరాజు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ పరిపూర్ణమైన ఆరోగ్యం ఆటల ద్వారానే సాధ్యమవుతుందని విద్యార్థులు తమ దైనందిన జీవితంలో ఆటలు కూడా ఒక భాగం చేసుకోవాలని, శారీరక దృఢత్వం ద్వారానే మానసిక దృఢత్వం లభిస్తుందని, ఇంతమంది విద్యార్థులకు ఇన్ని రకాల పోటీలు నిర్వహించడం సాధారణమైన విషయం కాదని, ఇందులో భాగస్వామ్యులైన ప్రతీ ఉపాధ్యాయుడు మరియు మేనేజ్ మెంట్ అభినందనీయులని తెలిపారు. విద్యాసంస్థల అధినేత సిహెచ్. వి.కె. నరసింహారావు మాట్లాడుతూ గెలుపు ఓటములతో సంబంధం లేకుండా క్రీడా స్ఫూర్తి తో పాల్గొన్న ప్రతీ విద్యార్థి అభినందనీయుడని, విద్యార్థులకు నేటి తరంలో తల్లిదండ్రులు చక్కని ప్రోత్సాహమిస్తున్నారని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో మున్ముందు ఈ విద్యార్థులు మరిన్ని విజయాలతో జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆశిస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థిలోనూ ప్రతిభ దాగి ఉంటుందని దానిని వెలికితీసి వారిని ఉన్నత స్థానానికి తీసుకువెళ్ళడానికి వారికి కావలసిన మనోధైర్యం ఇటువంటి పోటీలలో వచ్చిన విజయాలు ప్రేరణ ఇస్తాయని, ఈ ప్రేరణ ద్వారానే తమ విద్యార్థులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలనందు ప్రతిభ చూపి విజేతలుగా నిలుస్తున్నారని తెలిపారు. అనంతరం అతిధులకు జ్ఞాపికలు బహుకరించారు. కార్యక్రమం లో సీనియర్ ప్రిన్సిపల్ ఎం.వి.వి.ఎస్.మూర్తి, అకడమిక్ ఇంచార్జి లు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ఆంధ్ర తోలుబొమ్మలాట కనుమరుగవుతున్న తెగ



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ సమీపంలోని మాధవపట్నం గ్రామపంచాయతీలోని బకింగ్‌హామ్ కెనాల్ ఒడ్డున నివసిస్తున్న తోలుబొమ్మలాట కళాకారుల సంఖ్య వారి మతపరమైన ప్రొఫైల్‌లో అపూర్వమైన మార్పు కారణంగా తగ్గిపోయినప్పటికీ, తోలు తోలు బొమ్మలాట యొక్క పురాతన కళారూపం అంతరించిపోయే అంచున ఉంది.

మహారాష్ట్ర నుంచి వలస వచ్చిన ఈ తోలుబొమ్మలాటలు కాకినాడ నగరానికి దాదాపు 5 కిలోమీటర్ల దూరంలోని గోదావరి ప్రాంతంలోని మాధవపట్నం పంచాయతీలో స్థిరపడ్డారు. 1980వ దశకంలో, తెలుగు నటి జమున ప్రస్తుతం కనీసం 300 కుటుంబాలు నివసిస్తున్న పంచా యతీలో ఇంటి స్థలాలను పొంద డంలో వారికి సహాయం చేసింది. వారిలో ఎక్కువ మంది మరొక విశ్వాసాన్ని స్వీకరించారు మరియు తరువాత పూర్తిగా హిందూ పురాణ కథలపై ఆధారపడిన తోలుబొమ్మలాటను విడిచిపెట్టారు.

"ప్రస్తుతం, దాదాపు 60 మంది ప్రదర్శకులు తోలుబొమ్మలాట రంగంలో మిగిలి ఉన్నారు, ఆ 300 కుటుంబాలలో 50% కంటే ఎక్కువ మంది మరొక విశ్వాసాన్ని స్వీకరించారు. పర్య వసానంగా, అనేక మంది ప్రదర్శకులు తోలుబొమ్మలాటను విడిచిపెట్టారు. చివరిగా మిగిలిన 60 మంది కళాకారులను ఐదు బృందాలుగా ఏర్పాటు చేశారు, ఒక్కొక్కరిలో కనీసం ముగ్గురు నుంచి ఐదుగురు మహిళలు ఉన్నారు" అని గోదావరి ప్రాంతంలోని ప్రముఖ కళాకారులలో ఒకరైన తోట బాలకృష్ణ చెప్పారు.

తూర్పుగోదావరి జిల్లాలోని పెద్దాపురం, కరప, మండపేట, కోనసీమలో దాదాపు 100 కుటుంబాలు స్థిరపడ్డాయి. పూర్వం పశ్చిమ గోదావరి జిల్లాలో 10 కుటుంబాలకు తక్కువ కాకుండా సంచార జీవనం సాగిస్తున్నారు.

"ప్రదర్శకులు రామాయణం మరియు మహాభారతం వంటి హిందూ పురాణ గ్రంథాల నుండి సేకరించిన కథలను పఠించాలని భావిస్తున్నారు. అలాంటి అవసరం మరొక విశ్వాసాన్ని స్వీకరించిన చాలా మంది ఫీల్డ్‌ను విడిచిపెట్టేలా చేస్తుంది, "అని మిస్టర్ బాలకృష్ణ చెప్పారు.

మాధవపట్నం పంచాయతీ పరిధిలోని రాజీవ్ నగర్ లో మరో సెటిల్ మెంట్ లో ఉన్న తోలుబొమ్మలాటదారులకు ఇదే దుస్థితి.

కరోనా-19 పరిమితులు సడలించినప్పటి నుండి మా బృందం 10 కంటే తక్కువ ప్రదర్శనలను ప్రదర్శించింది. తోలుబొమ్మ లాటపై ఆధారపడిన కుటుంబం ఎలా బతుకుతుంది? జీవనోపాధి పొందే అవకాశం లేకపోవడంతో మనలో చాలా మంది అక్షరాలా వీధుల్లో అడుక్కుంటున్నారు" అని ద్విచక్ర వాహనంపై ఉపయోగించిన దుస్తులను విక్రయించే 34 ఏళ్ల తోలుబొమ్మలాట అనపర్తి రాజు చెప్పారు.

"యువ కళాకారులు కొన్ని లేదా ఇతర పనిని కనుగొనడంలో ఉన్నారు. కానీ ఈ పురాతన కళను ప్రోత్సహించడానికి తమ జీవితాలను అంకితం చేసిన పెద్దలు ఇప్పుడు ఎటువంటి ప్రదర్శనలు లేకపోవడంతో మానసిక షాక్‌లో ఉన్నారు. వారి తోలుబొమ్మలు పనిలేకుండా పడి ఉన్నపుడు వారికి సంతోషించడానికి ఏమీ లేదు, "అని రెండవ తరం తోలుబొమ్మలాటదారుడు రాజు జతచేస్తాడు. అతని తండ్రి అనపర్తి సుబ్బా రావు వయస్సు 70 మరియు వ్యాపారం లేదు.

రాజీవ్ నగర్ నివాసి, సుబ్బారావు ఆంధ్ర ప్రదేశ్‌లో మంచి సంఖ్యలో తోలుబొమ్మ కళాకారులను తీర్చిదిద్దారు మరియు భారతదేశం అంతటా ప్రదర్శనలు ఇచ్చారు. కానీ గత సంవత్సరం నుండి, ఆల్ ఇండియా రేడియో సుబ్బారావు బృందం యొక్క రికార్డింగ్‌లను ప్రసారం చేయడం ఆపివేసింది.

కాకినాడ సమీపంలోని మాధవపట్నం పంచాయితీలో అనపర్తి జనార్దనమ్మ అనే మహిళా దిగ్గజం సజీవంగా ఉన్న అతి పెద్ద తోలుబొమ్మలాటలో ఉంది,

## మిమిక్రీ ఆర్టిస్టుకి దొరకని సహజ నటుడు తెనాలి రామకృష్ణుడు.. ఆవారా కొడుక్కి తండ్రీ అన్నీ ఆయనే

చిత్ర పరిశ్రమలో ఒక వాదన ఉంది.. 'హీరోలందరూ నటులు కాలేరు. కానీ, నటులు హీరోలు కావచ్చు' ఎందుకంటే కథకు హీరో అయితే ఆ కథే అతడికి పేరు తీసుకొస్తుంది. కానీ, అదే కథకు నటుడు దొరికితే అది అద్భుత చిత్రమవుతుంది. ఈ రెండింటికీ సరిపోయే అతి కొద్ది మంది నటుల్లో చంద్రమోహన్ ఒకరు. ఆయన ఒక హీరో.. ఒక కమెడియన్.. ఒక క్యారెక్టర్ ఆర్టిస్ట్.. పిల్లలకు తండ్రి... ఇలా చెప్పుకొంటూ పోతే చంద్రమోహన్ ఒక సహజ నటుడు. నీరు ఏ పాత్రలో పోస్తే, దాని ఆకారాన్ని సంతరించుకున్నట్లు చంద్రమోహన్ కూడా ఆ పాత్రలో ఇమిడిపోతారు.. కలిసిపోతారు.. అందులో మమేకమై మన హృదయాలకు దగ్గరవుతారు.

**హీరో అయితే ఫైట్లే చేయాలా ఏంటి?**

చలం, పద్మనాభం, రాజబాబు కమెడియన్లుగానే కాక కథానాయకులుగానూ రాణించారు. కానీ, హీరోయిజంతోపాటు కామెడీ కూడా చేయగల నటుడిగా తనని తాను నిరూపించుకున్నారు చంద్రమోహన్. 'కొంటె కాపురం', 'సీతాపతి సంసారం', 'గోపాలరావుగారి అమ్మాయి', 'పక్కింటి అమ్మాయి', 'ఇంటింటి రామాయణం', 'రాధాకల్యాణం' తదితర చిత్రాలు చూస్తే, చంద్రమోహన్ చక్కటి హాస్యాన్ని పండిస్తూనే తన స్థాయి తగిన హీరోయిజాన్ని ఆయా పాత్రల్లో చూపించారు. ఇక '16ఏళ్ల వయసు'లో అవిటి వ్యక్తిగా, కాస్త తింగరతనం కలగలిసిన గోపాలకృష్ణ పాత్రలో చంద్రమోహన్ నటన తెలుగు ప్రేక్షకులను కట్టిపడేసింది. తాను ఇష్టపడే మల్లి మరొకరిని ఇష్టపడుతోందని తెలిసిన తర్వాత చంద్రమోహన్ పలికించే హావభావాలు సినిమాలో లీనమైన ప్రతి ప్రేక్షకుడిని కన్నీళ్లు పెట్టిస్తాయి. తమిళంలో ఇదే పాత్రను చేసిన కమల్‌హాసన్



చంద్రమోహన్ నటనకు ఫిదా అయిపోయారంటే అర్థం చేసుకోవచ్చు.

**చంద్రమోహన్ ఏదైనా చేస్తారు!**

చిత్ర పరిశ్రమలో నటుడిగా ప్రయాణం మొదలు పెట్టిన తర్వాత చాలా మంది ఏదో ఒక విషయంలో ప్రతిభను కనబరుస్తారు. అంటే యాక్షన్ హీరో, ఫ్యామిలీ స్టార్, కమెడియన్ ఇలా ఏదో ఒక దానిలో ఇమిడిపోతారు. 'చంద్రమోహన్ ఇలాంటి పాత్రలే చేస్తాడు' అని కాకుండా 'ఎలాంటి పాత్ర అయినా చేస్తాడు' అని అనిపించుకున్నారు. 'అన్ని పాత్రలకు సరిపోతున్నావు. ఏదోక రోజు మంచి అవకాశాలు వస్తాయి. అప్పటివరకూ వచ్చిన ప్రతి అవకాశాన్ని వదలకు' అని శోభన్‌బాబు ఇచ్చిన సలహానే 'సిరిసిరి మువ్వ'లో సాంబయ్యగా కనిపించినా, 'కురుక్షేత్రం'లో అభిమన్యుడిగా వీరవిహారం చేసినా, 'ప్రాణం ఖరీదు'లో మూగవాడిగా అద్భుత నటన కనబరిచినా మనకు ఆ పాత్రలే కనపడతాయి తప్ప చంద్రమోహన్ కనిపించరు. 'రామ్ రాబర్ట్ రహీమ్'లో కృష్ణ, రజనీకాంత్ యాక్షన్‌తో అదరగొడితే, చంద్రమోహన్ తన డిక్షన్‌తో అలరించారు. 'పక్కింటి అమ్మాయి' మనసు దోచేందుకు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంతో కలిసి చంద్రమోహన్ చేసే హంగామా ఎంత సహజంగా ఉంటుందో మాటల్లో చెప్పలేం.

**అందరిలో ఒకడు.. కానీ, గుర్తుండిపోతాడు!**

చంద్రమోహన్ తన కెరీర్‌లో ఫలానా పాత్రల కోసమేనని గిరిగీసుకుని కూర్చోలేదు. అగ్ర కథానాయకుడు ఏయన్నార్, కృష్ణ వంటి హీరోల చిత్రాల్లో నటిస్తూనే, మరోవైపు అప్పుడు చిత్ర పరిశ్రమలో స్టార్‌లుగా ఎదుగుతున్న చిరంజీవి, నాగార్జున, వెంకటేష్, బాలకృష్ణ వంటి హీరోల చిత్రాల్లో వారి స్నేహితుడి పాత్రల్లోనూ మెప్పించారు. దర్శక-రచయితలు ఆయనకు రాసిన పాత్రలకు వందశాతం న్యాయం చేసేవారు. 'ప్రతి ఘటన'లో లాయర్ గోపాలకృష్ణగా, 'శ్రీ షిర్డీ సాయిబాబా'లో నన్నలిగా, 'ఆదిత్య 369'లో 'తెనాలి రామకృష్ణగా' చంద్రమోహన్‌ను తప్ప మరొకరిని ఊహించుకోలేం. 'పెద్దరికం'లో తన తండ్రికి తెలియకుండా పెళ్లి చేసుకుని జగపతిబాబుకు దొరికిపోయినప్పుడు చంద్ర మోహన్ పలికించే హావభావాలు ఎంతగానే అలరిస్తాయి.

**కాలంతో మారిన చంద్రమోహన్**

కాలంతో పాటు ప్రతి మనిషీ మారాల్సిందే. అందుకు నటీనటులు ఏమీ అతీతులు కాదు. చంద్రమోహన్‌కు ఆ విషయం బాగా తెలుసు. అందుకే 50 ఏళ్ల పాటు ఇండస్ట్రీలో నటుడిగా కొనసాగారు. వయసుకు తగిన పాత్రలను ఎంపిక చేసుకోవాల్సిన సమయం వచ్చిందని అర్థం చేసుకున్నారు. 90వ దశకం నాటికి హీరో, కమెడియన్ పాత్రలకు నెమ్మదిగా స్వస్తి పలికి, తండ్రి పాత్రలు చేయడం మొదలు పెట్టారు. 'కలికాలం'తో మొదలైన ఆ ప్రవాహం.. చివరి వరకూ కొనసాగింది. 'గులాబీ'లో కొడుకు అతడి స్నేహితులతో కలిసిపోయే తండ్రిగా ఎంతగా అలరించారో, 'ఆమె'లో ఇద్దరు కూతుళ్లకు తండ్రిగా, పరిస్థితులకు తలవంచే మధ్యతరగతి ఉద్యోగిగా అంతే భావోద్వేగాలను పంచారు. 'నిన్నే పెళ్లాడతా'లో ఆయిల్ పుల్లింగ్ చేసినా, 'ప్రేమించుకుందాం రా'లో పేపర్ వేసే వాడితో గొడవ పడినా ఆయనకే చెల్లింది. 'తమ్ముడు', 'మనసంతా నువ్వే', 'నువ్వు నాకు నచ్చావ్', 'నువ్వే నువ్వే', 'సంతోషం' ఇలా చెప్పుకొంటూ పోతే, ఒక కుటుంబరావు, ఒక శేఖరం, ఒక చంద్రం కనిపిస్తారు.

**ఆవారా కొడుకు.. ఆవేదన పడే తండ్రి..**

'7/జీ బృందావనకాలనీ' 2004లో యువ హృదయాలను కట్టిపడేసిన చిత్రం. ఇందులో రవి తండ్రి పాత్రలో చంద్రమోహన్‌ను తప్ప మరొకరిని ఊహించుకోలేం. అటు చదువు చదవకుండా, ఇటు పని చేయకుండా బాధ్యత లేకుండా తిరిగే కొడుకు పట్ల ఒక సగటు తండ్రి పడే ఆవేదన చంద్రమోహన్ తన నటనతో ఆవిష్కరించిన తీరు నభూతో.. ఎందుకంటే, ఇప్పటికీ మీమర్స్‌కు ఆ పాత్ర ఒక అసెట్. కొడుక్కి ఉద్యోగం వచ్చిన తర్వాత తన భార్యతో 'ఇంకొకసారి నా కొడుకుని ఎవరైనా పనికిమాలినవాడు అంటే ఊరుకోను' అంటూ ఆయన పలికే సంభాషణలు ప్రతి యువకుడితోనూ కన్నీళ్లు పెట్టించాయి. ఇక 'రణం', 'ఢీ', 'కృష్ణ', 'లౌక్యం' తదితర చిత్రాల్లో కొడుకు వల్ల ఇబ్బందులు పడే సగటు తండ్రి పాత్రలో నవ్వులు పంచారు.

**మిమిక్రీ ఆర్టిస్టుకి దొరకని సహజ నటుడు**

ఒకరి నటనను, వారి వాయిస్‌ను అనుకరించడం మనం చూస్తూనే ఉంటాం. చాలా తక్కువ మంది నటులను మాత్రమే ఎవరూ అనుకరించలేరు. ఒక నటుడిని అనుకరించాలంటే అతడిలోని నటనాపరమైన ఒక మేనరిజం పట్టుకోవాలి. అలాంటి మేనరిజాలేమీ లేకుండా పాత్రకు తగ్గట్టు మారిపోతుంటే ఆర్టిస్టను ఇమిటేట్ చేయడం కష్టం. అలా మిమిక్రీ ఆర్టిస్టకు కూడా దొరకని నటుడే చంద్రమోహన్. అందుకే ఆయన సహజ నటుడు అయ్యారు.

# నవంబరు 18న ఐఆర్‌టిసిసి జ్యోతిర్లింగ యాత్ర ప్రారంభం




పశ్చిమ మరియు ఉత్తర భారతదేశంలోని ఏడు జ్యోతిర్లింగాలు మరియు స్టాట్యూ ఆఫ్ యూనిటీని కలుపుతూ ఆంధ్రప్రదేశ్ నుండి బయలుదేరే దక్షిణ మధ్య రైల్వే యొక్క మొదటి 'భారత్ గౌరవ్' రైలు నవంబర్ 18 న తన ప్రయాణాన్ని ప్రారంభించనుంది.

నవంబరు 18 నుంచి ఈ యాత్ర ప్రారంభం అవుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల గుండా ఈ రైలు ప్రయాణిస్తుంది. విజయవాడ, ఖమ్మం, కాజీపేట, సికింద్రాబాద్, నిజామాబాద్ స్టేషన్లలో ఈ రైలు ఎక్కొచ్చు. ప్రయాణం అనంతరం అయా రైల్వే స్టేషన్లలో దిగే వెసులుబాటు ఉంది. ఈ టూర్ మొత్తం పన్నెండు రాత్రులు పదమూడు పగళ్లు కొనసాగుతుంది. టూటైర్ ఏసీ, త్రీటైర్ ఏసీ, స్లీపర్ క్లాసుల్లో ప్రయాణానికి టికెట్లు బుక్ చేసుకోవచ్చు. టూటైర్ ఏసీ క్లాసుల్లో టికెట్లు బుకింగ్‌లు ఇప్పటికే పూర్తయ్యాయి. మిగిలిన రెండు క్లాసుల్లో టికెట్లు అందుబాటులో ఉన్నాయి. టికెట్ ధరలు రూ.21 వేల నుంచి ప్రారంభమవుతాయి. ఈ రైలు తెలంగాణలోని ఖమ్మం, కాజీపేట, సికింద్రాబాద్ మరియు నిజామాబాద్, మహారాష్ట్రలోని నాందేడ్ మరియు పూర్ణతో సహా ప్రధాన స్టేషన్లలో ఆగుతుంది.

టూరిస్ట్ ప్యాకేజీ "స్టాచ్యూ ఆఫ్ యూనిటీతో సప్త జ్యోతిర్లింగ దర్శన యాత్ర" ఉజ్జయిని (మహాకాళేశ్వర్ & ఓంకారేశ్వర్), వడోదర (స్టాట్యూ ఆఫ్ యూనిటీ), ద్వారక, సోమనాథ్, నాసిక్ (త్రయంబకేశ్వర్), పూణే (భీమ శంకర్) మరియు ఔరంగాబాద్ (గ్రీష్ణేశ్వర్ టెంపుల్) వంటి ప్రదేశాలను కవర్ చేస్తుంది

నవంబర్ 18న విజయవాడలో రాత్రి ఎనిమిది గంటలకు రైలు బయల్దేరుతుంది. ఖమ్మం మీదుగా ప్రయాణం సాగుతుంది. రెండో రోజు వేకువజామున 2: 42 గంటలకు సికింద్రాబాద్ చేరుకొని అక్కడ యాత్రికులను ఎక్కించుకొని ప్రయాణం కొనసాగుతుంది. మూడో రోజు ఉదయం 5:35 గంటలకు ఉజ్జయిని చేరుకుంటారు. అల్పాహారం తీసుకొని ఉజ్జయిని మహాకాళేశ్వర్ ఆలయాన్ని దర్శించుకుంటారు. ఆ రోజు రాత్రి అక్కడే బస ఉంటుంది. నాలుగో రోజు ఉదయం టిఫిన్ చేసుకొని రోడ్డు మార్గం ద్వారా ప్రయాణించి ఓంకారేశ్వర ఆలయాన్ని దర్శించుకుంటారు. సాయంత్రం ఉజ్జయిని రైల్వే స్టేషన్ చేరుకొని వడోదరకు పయనమవుతారు. ఐదోరోజు ఉదయం 7:30 గంటలకు వడోదర చేరుకుంటారు. అక్కడ ముందుగా బుక్ చేసిన హోటల్‌కు తీసుకెళ్తారు. కాసేపు విశ్రాంతి తీసుకున్న తర్వాత స్టాట్యూ ఆఫ్ యూనిటీ (ఐక్యతా మూర్తి)ని వీక్షిస్తారు. అనంతరం ద్వారకకు బయల్దేరుతారు.

ఆరో రోజు ద్వారకలో ద్వారకాదీశ్ ఆలయాన్ని వీక్షిస్తారు. రాత్రి బస అక్కడే ఉంటుంది. ఏడో రోజు ఉదయం టిఫిన్ చేశాక బెట్ ద్వారకను వీక్షించి, నాగేశ్వర జ్యోతిర్లింగాన్ని దర్శించుకొని సాయంత్రానికి ద్వారకకు చేరుకుంటారు. తర్వాత సోమనాథ్‌కు బయల్దేరుతారు.ఎనిమిదో రోజు సోమనాథ్‌లో కాస్త సేద తీరాక సోమనాథ్ జ్యోతిర్లింగాలయాన్ని దర్శించుకొన్నాక సాయంత్రం సోమనాథ్ రైల్వే స్టేషన్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి మళ్లీ ప్రయాణం ప్రారంభమవుతుంది.తొమ్మిదో రోజు రాత్రి నాసిక్ లోనే బస ఉంటుంది. పదో రోజు ఉదయం టిఫిన్ చేశాక త్రయంబకేశ్వరున్ని సందర్శించి తిరిగి నాసిక్ రోడ్డు రైల్వే స్టేషన్‌కు వచ్చి పుణెకు పయనమవుతారు. 11 రోజు ఉదయం టిఫిన్ చేశాక భీమశంకర్ జ్యోతిర్లింగాన్ని దర్శించుకొని ఔరంగాబాద్ బయల్దేరతారు.

12 రోజు ఔరంగాబాద్‌లో కొంచెం సేపు సేద తీరాక ఘృష్ణేశ్వర జ్యోతిర్లింగాన్ని దర్శించుకొని సికింద్రాబాద్‌కు పయనమవుతారు. 13వ రోజు ఉదయం 5 గంటలకు సికింద్రాబాద్, మధ్యాహ్నం 1 గంటకు విజయవాడ చేరుకుంటారు. దీంతో మీ సప్త జ్యోతిర్లింగాల దర్శనం పూర్తవుతుంది.

ఉదయం టీ, అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం అంతా రైల్వే సిబ్బందే చూసుకుంటారు. రాత్రి బస కూడా రైల్వేదే బాధ్యత. యాత్రికులకు ట్రావెల్ ఇన్సూరెన్స్ ఉంటుంది. పర్యాటక ప్రదేశంలో ఎక్కడైనా ప్రవేశ రుసుములు ఉంటే మాత్రం వ్యక్తులే చెల్లించుకోవాలి. టికెట్ ధర ఎకానమీలో అంటే స్లీపర్ క్లాస్‌లో ప్రయాణానికి ఒక్కో టికెట్ ధర (ట్విన్, ట్రిపుల్ షేరింగ్) రూ.21,000 5-11 ఏళ్ల మధ్య చిన్నారులకు అయితే రూ.19,500 చెల్లించాలి. స్టాండర్డ్‌లో అంటే థర్డ్ ఏసీ ప్రయాణానికి (ట్విన్, ట్రిపుల్ షేరింగ్) రూ.32,500 5-11 ఏళ్ల మధ్య చిన్నారులకు అయితే రూ.31,000 చెల్లించాలి.

కంఫర్ట్‌లో 2ఏసీ ప్రయాణానికి (ట్విన్, ట్రిపుల్ షేరింగ్) రూ. 42,500/- 5-11 ఏళ్ల మధ్య చిన్నారులకు రూ.40,500 చెల్లించాలి.




## క్రాకర్స్ కాల్చేటప్పుడు ఈ జాగ్రత్తలు పాటించండి!



కాటన్ దుస్తులు వేసుకుని పటాకులు కాల్చాలి. గడ్డివాము, గుడిసెల దగ్గర పటాకులు కాల్చొద్దు. కాలని వాటిని తిరిగి వెలిగించే ప్రయత్నం చేయవద్దు. నీళ్ల బకెట్ పక్కన పెట్టుకోవాలి. చెప్పులు వేసుకొని కాల్చాలి. అగ్గిపుల్లలకు బదులు కొవ్వొత్తులు, అగర బత్తులతో పటాకులు వెలిగించాలి. పటాకులను గ్యాస్ స్టవ్ దగ్గర పెట్టకూడదు బట్టలపై నిప్పురవ్వ పడితే వెంటనే ఒంటిపై దుప్పటి కప్పాలి.

# మద్యం లారీ బోల్తా

## బాటిళ్ల కోసం ఎగబడ్డ మందుబాబులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం జిల్లా మధురవాడ కొమ్మది వద్ద ఉచిత మద్యం కోసం జనాలు ఎగబడ్డారు. ఫ్రీగా వస్తే ఫినాయిల్ కూడా మనోళ్లు వదలరు అన్నట్లుగా వ్యవహరించారు. వివరాల్లోకి వెళ్తే.. విశాఖ జిల్లా మధురవాడ కొమ్మది వద్ద మద్యం లోడుతో వెళ్తున్న లారీ బోల్తా పడింది. దీంతో లారీలో ఉన్న లిక్కర్ బాక్సులు మొత్తం రోడ్డుపై చెల్లా చెదురుగా పడిపోయాయి. లారీ అలా బోల్తా కొట్టిందో లేదో మందుబాబులు అలా పట్టేశారు.

ఆ సమయంలో అటుగా వెళ్తున్న వాహనదారులు మద్యం బాక్సులను చూసి వెంటనే తమ వాహనాలను ఆపారు. రోడ్డుపై పడిన మద్యం బాటిళ్లను అందిన కాడికి ఎత్తుకెళ్లారు. ఇలాంటి బంపర్ ఆఫర్ మళ్లీ రాదని భావించి బాటిళ్లకు బాటిళ్లు పట్టుకెళ్లారు. రోడ్డుపై పడ్డ మద్యం బాటిళ్లను అందినకాడికి అందినట్టు పట్టుకొని స్థానికులు వెళ్లిపోయారు. కొందరైతే పెట్టెలను కూడా ఎత్తుకెళ్తూ కనిపించారు. అయితే లారీలో ఉన్న డ్రైవర్ సంగతి ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు. కాగా సమాచారం అందుకున్న పోలీసులు రంగంలోకి దిగే సమయానికి రోడ్డుపై బాటిల్స్ పెంకులు తప్ప ఏమీ కనిపించలేదు. పోలీసులు స్థానికులను నిలువరించి పరిస్థితిని అదుపు చేశారు.










VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, ,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676